అనుదినం జనస్వరం
# నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
శుక్రవారం 03 మార్చి 2023

## కొల్లూరులో కంటి వెలుగు ప్రారంభం

**నవతెలంగాణ -ఆలేరు రూరల్**

మండలంలోని కొల్లూరు గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ రావు డాక్టర్ నవీన్ కుమాం ప్రారంభించారు ఈ సందర్భంగా రిబ్బన్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని మార్చి 14 తేదీ వరకు గ్రామంలో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోటగిరి జయమ్మ వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్ ,పల్లె దావకాన డాక్టర్ సుప్రియ, పంచాయతీ కార్యదర్శి మల్లేష్ ,మాజీ వైస్ ఎంపీపీ కోరికొప్పుల కిష్టయ్య, ఏఎన్ఎంలు జయమ్మ, శ్రీలత ,ఉప సర్పంచ్ మహేందర్ ,కారోబార్ రమేష్ పాల్గొన్నారు.

## గౌడ సంఘం గ్రామ అధ్యక్షునిగా వీరయ్య గౌడ్

**తిరుమలగిరి:** తిరుమలగిరి మండలం గుండెపురి గ్రామంలో గురువారం గ్రామ గౌడ సంఘం సొసైటీ అధ్యక్షుడిని పాలకుర్తి వీరయ్య గౌడ్, కార్యదర్శిగా మేంచు అశోక్ గౌడ్, ఉపాధ్యక్షులుగా పులి పంపుల భద్రయ్య గౌడ్, కార్యవర్గ సభ్యులుగా మద్దెల సోమయ్య గౌడ్, కాసగాని వెంకన్న గౌడ్, రెడ్డి మల్ల సైదులు గౌడ్, పాలకుర్తి వెంకన్న గౌడ్, పాలకుర్తి వెంకటయ్య గౌడ్, సిరగాని వీరయ్య గౌడ్‌లను ఎన్నుకున్నారు. కుల పెద్దగౌడ్ పాలకుర్తి వెంకన్న లను సంఘ సభ్యులుగా ఎంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సారుకోళ్ల గౌడ్ మామిడి యాదగిరి, కమిటీ పెద్దలు పాలకుర్తి లక్ష్మీనారాయణ,పాలకుర్తి సైదులు, నామాల సోమయ్య, పాలకుర్తి ఉపేందర్, శీను, గురుమూర్తి ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల సంక్షేమానికి కృషి చేశా







- గిరిజన సంఘం రాష్ట్ర మహాసభ ప్రారంభ ఉపన్యాసంలో జూలకంటిరంగారెడ్డి

**నవతెలంగాణ -మిర్యాలగూడ**

తాను మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో గిరిజన సంక్షేమానికి కృషి చేశానని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. మిర్యాలగూడలోని ఏఆర్సీ ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మహాసభ సందర్భంగా గురువారం ప్రారంభ ఉపన్యాసం చేశారు. శాసనసభ్యులుగా గిరిజన అభివృద్ధి కోసం పాటుపడినట్టు తెలిపారు. ముఖ్యంగా దామచర్ల మండలంలోని కల్లేపల్లి, నర్సాపురం, గుర్రంబోడు లిఫ్టుల ఏర్పాటుకు కృషి చేశానని దానిద్వారా లక్షల ఎకరాల్లో సాగు నీరు అందేలా చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. ఎన్నో ఏండ్లుగా అక్కడ భూములు బీడులుగా ఉంటే వాటిని సస్యశ్యామలం చేసేందుకు ప్రభుత్వలపై ఒత్తిడి తీసుకొచ్చి లిఫ్ట్ చేసి బీడు భూములను సాగు భూములుగా మార్చానని చెప్పారు. పోడు భూముల హక్కు పట్టాల కోసం పాదయాత్రలు చేపట్టినట్టు చెప్పారు. సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు ఇవ్వాలని అనేకమార్లు అధికారులు కలిసి ఒత్తిడి తీసుకొచ్చినట్లు తెలిపారు. అడవి భూముల్లో సాగు చేసుకుంటూ రైతులపై అటవీ అధికారులు అనేకమార్లు దాడులు చేసి భయభ్రాంతులకు గురి చేశారని రైతుల పక్షాన నిలబడి అనేక ఉద్యమాలు చేపట్టామని చెప్పారు. ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలను గిరిజనులకు అందేలా చర్యలు తీసుకున్నానన్నారు. గిరిజన పక్షాన అనేక పోరాటాలు చేశామని, భవిష్యత్తులో గిరిజనలకు అండగా నిలిచి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. జిల్లాలో గిరిజన సంఘం మరింత బలోపేతం కావాలని ఆ దిశగా ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ నాయకులు కర్ణాటక రాష్ట్ర బాధ్యులు గురుశాంత్, తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎం.ధర్మానాయక్, ఆర్.శ్రీ రామ్‌నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రవినాయక్ , సహాయ కార్యదర్శి భూక్య వీరభద్రం, బీమాసాహెబ్ వీరన్న వెంకన్న, కే.శంకర్, ఎం.శంకర్, ఎం.రవినాయక్, బి.విజయబాబు, ఏపీ గిరిజన నాయకులు నరసింహ నాయక్, లక్ష్మణ్ నాయక్, గణేష్ నాయక్ కర్ణాటక గిరిజన నాయకులు ఎం .బాలు నాయక్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు నారి ఐలయ్య, కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

### ముగిసిన తెలంగాణ గిరిజన సంఘ మహాసభలు
### 27 తీర్మానాలు ఆమోదం..నూతన కమిటీ ఎన్నిక

తెలంగాణ గిరిజన సంఘ రాష్ట్ర మూడో మహాసభలు నల్గొండ జిల్లా మిర్యాలగూడలో రెండు రోజులపాటు అట్టహాసంగా సాగి గురువారం సాయంత్రం ముగిశాయి. మొదటిరోజు మహాప్రదర్శన భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ సభకు జిల్లా నలుమూలల నుండి వేలాది మంది గిరిజనలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేశారు. గిరిజన సంస్కృతీ, సాంప్రదాయాలు నృత్యాలు డప్పు కోలాటాలతో ఉత్సాభరితంగా సాగింది. రెండవ రోజు గురువారం ఉదయం గిరిజన సంఘం సీనియర్ నాయకులు గుగులోతు ధర్మ జెండా ఆవిష్కరణ చేశారు. ప్రారంభ ఉపన్యాసం మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి చేయగా, ఆదివాసి అధికార్ రాష్ట్రీయ మంచ్, మాజీ ఎంపీ బృందాకరత్ సంఘం దిశ నిర్దేశం చేశారు, దేశవ్యాప్తంగా లంబాడీలు గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలు బిజెపి ఆర్ఎస్ఎస్ ఆలంబిస్తున్న వ్యతిరేక విధానాలను క్లుప్తంగా వివరించారు. తెలంగాణ గిరిజన సంఘం బలోపేతం కు తీసుకోవలసిన చర్యలు, చేపట్టబోయే ఉద్యమాల గురించి వివరించి చైతన్యపరిచారు. అనంతరం జిల్లాల వారీగా సంఘం నాయకులు నివేదిక సమర్పించారు. ఈ మహాసభలో 27 తీర్మానాలను ఆమోదించారు. అనంతరం 13 మందితో రాష్ట్ర కార్యదర్శివర్గం 57 మందితో రాష్ట్ర నూతన కమిటీని ఎన్నుకున్నారు.

# మతోన్మాద శక్తుల అరాచకాలను ఐక్యంగా ప్రతిఘటించాలి

- పూలే అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాంగ రక్షణ యాత్రలు
- కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ.స్కైలాబ్‌బాబు



**నవతెలంగాణ-మిర్యాలగూడ**

బీజేపీ పాలిత రాష్ట్రాల మాదిరిగానే మన రాష్ట్రంలో కూడా మతోన్మాద శక్తుల అరాచకాలు పెట్రేగిపోతున్నాయని, ఈ దారుణాలకు రాష్ట్ర ప్రభుత్వం పౌర సమాజం అడ్డుకట్ట వేయాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ. స్కైలాబ్‌బాబు పిలుపునిచ్చారు. గురువారం మిర్యాలగూడలో నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఇటీవల రాష్ట్రంలో ఆర్ఎస్ఎస్ ప్లాన్ ప్రకారం దళితులు బలహీన వర్గాలపై భౌతికంగా మూక దాడులు చేస్తున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం ఈ దాడులపట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తుందన్నారు. పౌరసమాజం, ప్రభుత్వం ఐక్యంగా ప్రతిఘటించాలన్నారు. ఒక భిన్న అభిప్రాయం వ్యక్తం చేస్తే పోలీసు స్టేషన్లలోకి చొరబడి వికారాబాద్ జిల్లా యాలాల మండల పోలీసు స్టేషన్‌లో పోలీసుల సమక్షంలో మూక దాడులకు పాల్పడ్డారని చెప్పారు. హన్మకొండలో బైరీ నరేష్‌పై పోలీసు వెహికిల్‌లోకి జొరబడి పోలీసుల సమక్షంలోనే హత్యాయత్నంకు పాల్పడ్డారని, పోలీసులు ప్రేక్షక పాత్ర పోషించారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం విడనాడి మతోన్మాద శక్తులను అడ్డుకోవాలన్నారు. రాష్ట్రంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పలన్నారు. పూలే, అంబేద్కర్ జయంతులను పురస్కరించుకొని మార్చి, ఏప్రిల్ మాసాలను మహనీయుల మాసాలుగా పాటించాలని, రాష్ట్రవ్యాప్తంగా రాజ్యాంగ రక్షణ కోసం రిజర్వేషన్ల పరిరక్షణ కోసం ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవడానికి బైక్ యాత్రలు పూలే, అంబేద్కర్ జాతరలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. లక్షలాది కరపత్రాలు వేసి దళితులను చైతన్యపరచాలన్నారు. గ్రామ గ్రామాన పూలే, అంబేద్కర్ జయంతుల సందర్భంగా సాంస్కృతి ఉత్సవాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, మెడికల్ క్యాంపులు, శ్రమదానాలు, పండ్ల పంపిణీ వంటి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో దళితులకు ఇచ్చిన వాగ్దానాలైనా దళిత బంధు, ఎస్సీ కార్పొరేషన్ రుణాలు వంటి వాటిని అమలు చేయాలన్నారు. పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలన్నారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా రాష్ట్ర దినోత్సవాన్ని రాష్ట్రమంతటా జరపాలని చెప్పారు. వరంగల్‌లో జరిగిన గిరిజన వైద్య విద్యార్థి ప్రీతి ప్రీతి మృతికి కారకులను కఠినంగా శిక్షించాలని, ఆమె కుటుంబానికి న్యాయం చేయాలని, ఆమె కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ గ్రేడ్ వన్ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేవీపీఎస్ సమావేశంలో కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రేమిడాల పర్శరాములు, కోడిరెక్క రాధిక, జిల్లా నాయకులు కోడిరెక్క మల్లయ్య, బొల్లెపల్లి పాపారావు, దైద దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# 15న ఇంటర్మీడియట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లూ చేపట్టాలి



- కలెక్టర్ పమేలా సత్పతి

**భువనగిరిరూరల్:** ఈనెల 15 నుండి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. గురువారం కాన్ఫరెన్స్ హాల్లో ఇంటర్ పరీక్షలపై సంబంధిత శాఖల అధికారులతో కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఇంటర్మీడియట్ పరీక్షలకు చేపట్టవలసిన పనులను మీద సమీక్షిస్తూ, మార్చి 15 వ తేదీ నుండి ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించబడుతున్నందున అధికారులు సమన్వయంతో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లాలో 31 పరీక్షా కేంద్రాల ద్వారా 13,309 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, 11 ప్రశ్న పత్రాల స్టోరేజ్ పాయింట్లు ఉంటాయని, ఒక ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్, రెండు సిట్టింగ్ స్క్వాడ్ టీములు, ఒక జిల్లా ఎగ్జామినేషన్ కమిటీ టీమ్ పరీక్షల నిర్వహణను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తాయని తెలిపారు. పోలీస్ శాఖ వారు పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు నిర్వహించాలని, తహశీలుదార్లు పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని, పరీక్షా సమయంలో జీరాక్స్ సెంటర్లు మూసివేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు హాజరయ్యేలా ఆర్టీసీ అధికారులు బస్సులను నడపాలని, వైద్య అధికారులు పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులతో మెడికల్ పాయింట్ ఏర్పాటు చేయాలని, విద్యుత్ శాఖ అధికారులు పరీక్షా కేంద్రాలలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పోస్టల్ శాఖ వారు జవాబు పత్రాలను సరిగా రిసీవ్ చేసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాలలో మంచినీరు, ఫాన్స్, టాయిలెట్స్ ఏర్పాట్లు సరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ డి శ్రీనివాస్ రెడ్డి, చౌటుప్పల్ రెవిన్యూ డివిజనల్ అధికారి కె వి ఉపేందర్ రెడ్డి, పోలీస్ అసిస్టెంట్ కమిషనర్ వెంకట్ రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ ఆఫీసర్ రమణి, అధికారులు పాల్గొన్నారు.

# బీజేపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలూ మోసపోయారు

- మోడీ పాలనలో పేదల బతుకులు దినస్థితికి చేరాయి
- బీజేపీ నాయకుల్ని కార్యకర్తలు ఎక్కడెక్కడికి నిలదీసి తరిమికొట్టాలి
- మంత్రి మల్లారెడ్డి



**నవతెలంగాణ -యాదగిరిగుట్ట**

తొమ్మిదేళ్ల బీజేపీ పాలనలో అన్ని వర్గాలు ప్రజలూ మోసపోయారని, మోడీని నమ్మి ఓట్లు వేస్తే నిత్యావస ధరలను ఇష్టారాజ్యాంగ పెంచి ప్రజల్ని నట్టేట ముంచాడని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి విమర్శించారు. గురువారం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామిని ఆయన దర్శించుకున్నారు .అనంతరం పట్టణంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షలో ఆయన మాట్లాడుతూ 2014కు ముందు రూ.400 ఉన్న సిలిండర్ ధర ప్రస్తుతం రూ.1300 పెంచారని విమర్శించారు. మోడీ పాలనలో పేదోళ్ల బతుకులు మరింత దినస్థితికి చేరాయన్నారు.ఇంతగా దౌర్జన్యం చేసే ప్రభుత్వాన్ని తన రాజకీయ జీవితంలో ఇప్పటివరకు చూడలేదన్నారు. బీజేపీ లీడర్లను ధరలపై ఎక్కడికక్కడ నిలదీయాలని ప్రజల్ని కోరారు.2024 లో కేంద్రంలో బీఆర్ఎస్ సర్కారు ఏర్పడుతుందని జోష్యం చెప్పారు. బీఆర్ఎస్ పార్టీయే బీజేపీకి ప్రత్యామ్నాయమన్నారు. తెలంగాణ మాదరిగా దేశాన్ని అభివృద్ధి చేసే దమ్మున్న హీరో కేసీఆర్ అని కొనియాడారు .బీజేపీ ప్రభుత్వానికి నూకలు చెల్లాయని వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీని తరిమికొడతారన్నారు. విదేశాల్లో దాచుకున్న నల్లధనం తెచ్చి పేదలకు పంచుతామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. పేదల సొమ్మును ఆదాని కి దోచిపెడితే ఒక్కరోజులోనే ఆవిరి అయిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు .ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ హయాంలో ఆర్థిక వ్యవస్థ సర్వనాశనమైందని దుయ్యబట్టారు. పేద ప్రజలకు నిరంతరం అవసరం ఉండే గ్యాస్ సిలిండర్లపై బాధలు ఇంకా పెంచడం అన్యాయం అన్నారు. రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వ వైఖరి నిరసనగా మరిన్ని పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమిది రవీందర్ గౌడ్ ,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రే వెంకటయ్య, జెడ్పీటీసి తోటకూరి అనురాధ, మున్సిపల్ చైర్మెన్ ఎరుకల సుధా హేమేందర్ గౌడ్ గౌలికార్ అరుణ,గుండ్లపల్లి వాణి , పెలిమెల్లి శ్రీధర్ పాపట్ల నరహరి ,ఎరుకల హేమేందర్ ,గుండ్లపల్లి భరత్ ,ముక్కెర్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చక్రతీర్థం, మహా పూర్ణహుతి




**నవతెలంగాణ -యాదగిరిగుట్ట**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం సర్వ దోష పరిహారార్థం నిర్వహించే చక్రతీర్థం ఓం పూర్ణ మద పూర్ణమిద పూర్ణత్ పుర్ణం మంత్ర పఠంతో చేపట్టే మహా పూర్ణాహుతి కార్యక్రమాన్ని అర్చకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. అంతకుముందు ఆలయంలో నిత్య ఆరాధనలు చేపట్టారు. పంచాయిదాలలో మూర్తిమంతమైన దేవతగా ఆల్వార్గా ఎంత రూపంగా యంత్రాదిష్ఠాన దేవతగా దుష్ట శిక్షణలో ప్రముఖ ఆయుధంగా కీర్తింపబడే సుదర్శన ఆయుధానికి శాస్త్రానుసారంగా నిర్వహించి స్వామివారి పుష్కరిలో పవిత్ర స్నానం చేపట్టడమే చక్రతీర్థం ప్రత్యేకత అని అర్చకులు తెలిపారు. సాయంత్రం ఆలయంలో పుష్పయాగం దేవతో ద్వాసన దోపోత్సవంలో నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో లక్ష్మీ నరసింహ స్వామికి అత్యంత ప్రీతికరమైన వేడుక దోపు మహోత్సవ వేడుకను అర్చకులు వివరించారు.

**ధార్మిక సాహిత్య సంగీత మహాసభలు**

బ్రహ్మోత్సవాలు భాగంగా ధార్మిక సాహిత్య సంగీత మహాసభలో గురువారం కొనసాగాయి. ఉదయం లక్ష్మీనారాయణ భజన మండలి భాగ్యలక్ష్మి భజన మండలి వారితో భజన,అనంతరం ఆస్థానం వారితో వైదిక ప్రార్థన కె.వి నరసింహులుతో ఉపన్యాసం, ముదపాక బాలసుందరం భాగవతాలతో విరాటపర్వం హరికథ నిర్వహించారు. సాయంత్రం సుస్వర అకాడమీతో భక్తి సంగీతం చేపట్టారు.



**ఉచిత వైద్య శిబిరం**

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారితో గురువారం కూడా భక్తులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.వారితో పాటు శ్రీకర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో కూడా వైద్య శిబిరం నిర్వహించారు.

# సాధన ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించొచ్చు



- కలెక్టర్ పమేలా సత్పతి

**నవతెలంగాణ - భువనగిరి**

సాధన ద్వారా చదువులో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి విద్యార్థులకు సూచించారు.గురువారం పట్టణంలోని సాయికృప కాలేజీలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ బీసీ బాలుర ,బాలికల వసతి గృహాల పదవ తరగతి విద్యార్థులకు ఏప్రిల్ 3 వ తేదీ నుండి ప్రారంభమయ్యే 10 వ తరగతి పరీక్షలకు సన్నద్ధం అయ్యేందుకు ప్రేరణ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆమె విద్యార్థులకు ప్రేరణ కలిగించే అంశాలను మాట్లాడారు. హార్డ్ వర్క్, సాధన మాత్రమే జీవితాంతం పనికి వస్తుందని, ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని అన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మందడి ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ, దొంగతనం చేయలేనిది ఒక్క విద్య మాత్రమేనని, ఇలాంటి శిక్షణా తరగతుల ద్వారా నైపుణ్యాలను పెంచుకోవాలన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ కె.నారాయణరెడ్డి మాట్లాడుతూ, ప్రేరణ శిక్షణా కార్యక్రమం ద్వారా సైన్స్, ఇంగ్లీష్, మ్యాథమెటిక్స్ సబ్జెక్టులలో అవగాహన పొందాలన్నారు. అనంతరం విద్యార్థులకు కలెక్టర్ ఆల్ ఇన్ వన్ బుక్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి యాదయ్య, డివిజనల్ సంక్షేమ అధికారి వసంతకుమారి, శిక్షణ అధ్యాపక బృందం వనజ, నరసింహ చారి, వీరారెడ్డి పాల్గొన్నారు.








# విద్యుత్ ఉద్యోగుల నిరసన

**నవతెలంగాణ - భువనగిరి**

విద్యుత్ ఉద్యోగులు 2022 వేతన సవరణ, ఈపీఎఫ్ నుండి జీపీఎఫ్ మార్పిడి, ఆర్టిజెన్లకు పర్సనల్ పే బేసిక్ లో కలుపుతూ ఆర్పి అన్లిమిటెడ్ మెడికల్ పాలసీ తదితర సమస్యలపై టిఎస్పి డీజే ఏసి ఆధ్వర్యంలో విడతలవారీగా నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తూ రెండవ రోజు నల్ల బ్యాడ్జీలు ధరించి భువనగిరి డివిజనల్ కార్యాలయం ముందు గురువారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో విద్యుత్ ఉద్యోగులు ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఎస్ అమర్నాథ్, కన్వీనర్ డిఎస్ మల్లికార్జున్, కో కన్వీనర్లు బొబ్బిలి మురళి, ఎం ఆర్ రవీందర్, కే శ్రీనివాస్, బి సత్యనారాయణ, విద్యుత్ ఉద్యోగ నాయకులు, పడిగం యాదగిరి, వెంకటేశం పాల్గొన్నారు.

# యాకేష్‌పై పీడీ యాక్ట్ కేసు నమోదు

- చర్లపల్లి జైలుకు తరలింపు




**నవతెలంగాణ- భువనగిరిరూరల్**

భువనగిరి మండలంలోని బిఎన్ తిమ్మాపురం గ్రామానికి చెందిన మేడబోయిన యాకేష్ పై పీడీ యాక్ట్ నమోదు చేసినట్లు భువనగిరి రూరల్ ఎస్సై హెచ్ రాఘవేందర్ గౌడ్ తెలిపారు. అతనిపై విద్యార్థినిలపై వేధింపులు, ఈవ్ టీజింగ్ వంటి ఆరోపణలతో 2015లో భువనగిరి టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. 2018లో అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్‌లో అమ్మాయిలను వేధింపులకు గురి చేయడం , అతని ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో కేసు నమోదైంది. ఈ ఏడాది జనవరి 7న తిమ్మాపురం గ్రామంలో 14 ఏండ్ల బాలికను ఇంట్లో నిర్బంధించడం లైంగిక వేధింపుల ఆరోపణతో కేసు నమోదు కాగా, ఇతను పై వచ్చిన ఆరోపణలను పరిగణలోకి తీసుకొని పీడీ యాక్ట్ నమోదు చేశారు. అతన్ని గురువారం చర్లపల్లి జైలుకు తరలించినట్లు రూరల్ సీఐ వెంకటయ్య, ఎస్సై రాఘవేందర్ గౌడ్ తెలిపారు.

# మొక్కుబడిగా సాగిన సర్వసభ్య సమావేశం

- ప్రొటోకాల్ పై రగడ



**నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం**

గురువారం ఎంపీపీ గుత్తా ఉమాదేవి అధ్యక్షతన నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా సాగింది. మూడు నెలలకొక్కసారి సమావేశం నిర్వహించాలి కనుక నిర్వహిస్తున్నట్లుగా ఈ సమావేశం కొనసాగింది.ఖాళీ కుర్చీలే అధికం గా కనిపించాయి.మొత్తం 13 మంది ఎంపీటీసీలు ఉండగా ఎంపీపీ తోపాటు వైస్ ఎంపీపీ రాజు పుట్టపాక,గుడిమల్కాపురం, జనగాం ఎంపీటీసీలు మర్రి వసంత,శివరాత్రి కవిత,గడ్డం రాములమ్మ,మాత్రమే సమావేశానికి హాజరయ్యారు.31 మంది సర్పంచులు ఉండగా కేవలం ఐదారుగురు మాత్రమే సమావేశంలో కనిపించారు.29 మంది వివిధ శాఖలకు చెందిన అధికారులు సమావేశానికి హాజరు కావాల్సి ఉండగా కేవలం 18 శాఖలకు సంబంధించిన అధికారులు మాత్రమే హాజరయ్యారు. అధికారుల ప్రజా ప్రతినిధులు హాజరు కాకపోవడానికి ప్రధాన కారణం గత సమావేశాలకు హాజరు కాని అధికారులపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేకపోవడమే అని పలువురు అంటున్నారు. ఎంపీటీసీలను సమన్వయపర్చటంలో ఎంపీపీ విఫలం చెందినట్లు విమర్శలు వినిపిస్తున్నాయి.సమావేశానికి ఆహ్వానించి అవమానపరచడం సరికాదని గుజ్జ పీఏసిఎస్ చైర్మన్ దోడ యాదిరెడ్డి ఎంపీడీవో రాములు నిలదీశారు.ఎంపీపీ గుత్తా ఉమాదేవి జోక్యం చేసుకొని పిఎసిఎస్ చైర్మన్ లను వేదిక మీదికి పిలవాలని ప్రోటోకాల్ ఎక్కడ లేదని ఉంటే తనకు చూపించమని అన్నారు.ప్రోటోకాల్ లేకపోతే గత సమావేశంలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి హాజరైన సర్వసభ్య సమావేశానికి తమని వేదిక పైకి ఎందుకు ఆహ్వానించారని ప్రశ్నించారు.మిగతా మండలాలకు ఒక రకమైన ప్రోటోకాల్ మనకు మరో ప్రోటోకాల్ ఉంటుందా అని యాదిరెడ్డి ప్రశ్నించారు.ఇదిలా ఉంటే వాడిన వాటర్ బాటిళ్లల్లో నీళ్లు నింపి సభకు హాజరైన అధికారులకు ప్రజాప్రతినిధులకు ఇవ్వడం ఆశ్చర్యం కలిగించింది.ఒకసారి నీళ్లు తాగి పడేసిన వాటర్ బాటిల్లను తిరిగి ఉపయోగిస్తే ప్రమాదకరమని చెప్పే అధికారులు ప్రజాప్రతినిధులే తాగి పడేయాల్సిన బాటిళ్లలో తిరిగి నీళ్లను నింపి పంపిణీ చేశారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
2
శుక్రవారం 03 మార్చి 2023



## పాత కంప్యూటర్లు, పర్నిచర్, విడి బాగాల వేలం

● ఎస్పీ అపూర్వరావు

**నవతెలంగాణ-నల్లగొండ**

జిల్లా పోలీస్ కార్యాలయంలోని వివిధ రకాల పాత టెంట్లు, ఐటీ విభాగానికి చెందిన కంప్యూటర్లు, పర్నిచర్ వేలం నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ కే.అపూర్వరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 4 శనివారం ఉదయం 10.00 గంటలకు జిల్లా పోలీస్ కార్యాలయంలో వేలం నిర్వహిస్తున్నామని, ఈ వేలంలో వివిధ రకాల పాత టెంట్లు, ఐరన్ లీడింగ్ చైన్లు, కార్పెట్లు, హెల్మెట్లు, ఐటీ విభాగానికి చెందిన పర్నిచర్, కంప్యూటర్లు, ప్రింటర్లు, తదితర విడి విభాగాలు వేలం వేయనున్నారని తెలిపారు. వేలంలో పాల్గొనేవారు శనివారం ఉదయం 10 గంటలకు జిల్లా కార్యాలయంలో నిర్వహించే వేలంలో పాల్గొనగలని, పూర్తి వివరాలకు వెల్ఫేర్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ సంతోష్‌ను సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 8074898081 అని తెలిపారు.

## యువత క్రీడల్లో రాణించాలి

**నవతెలంగాణ-నార్కట్‌పల్లి**



యువత క్రీడల్లో రాణించాలని బీఆర్ఎస్ యువజన నాయకులు బింగి మహేష్ పేర్కొన్నారు. మండల పరిధిలోని తొండలవాయ్ గ్రామంలోతన సొంత ఖర్చులతో గ్రౌండ్ క్లీన్ చేయించి వాలీబాల్ కిట్‌ను గురువారం యువతకి అందజేశారు. ఈ సందర్భంగా బింగి మహేష్ మాట్లాడుతూ యువత క్రీడల్లో ఉన్నత స్థాయిలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో చింత శివశంకర్, మేడి రమేష్, చింత సతీష్, చింత మహేష్ గ్రామ యువత పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తా

● ధర్నాలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి


మిర్యాలగూడ

**నవతెలంగాణ-మిర్యాలగూడ**

అంగన్‌వాడీల సమస్యలను ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని, ఈ విషయంపై ఈరోజే ముఖ్యమంత్రి లేఖ రాస్తానని మాజీ ఎమ్మెల్యే జూలకటి రంగారెడ్డి అన్నారు. అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన మూడు రోజుల సమ్మెలో భాగంగా రెండవ రోజు గురువారం అంగన్వాడీలు ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీఓ చెన్నయ్యకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఆన్‌లైన్ విధానాన్ని రద్దు చేయాలని, అంగన్వాడీలపై రాజకీయ ఒత్తిడిలను తగ్గించాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రాలకే ఫుడ్ సరఫరా చేయాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఉద్యోగులకు గ్రా డ్యూటీ చెల్లించాలన్నారు. వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని చెప్పారు. టీచర్లతో సమానంగా అంగన్‌వాడీ ఉద్యోగులకు వేతనం, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఖాళీ పోస్టులు వెంటనే భర్తీ చేసి ఈ సమస్య పరిష్కార కోసం తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు. అంగన్‌వాడీ ఉద్యోగులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని, వేతనంతో కూడిన మెడికల్ సెలవులు అమలు చేయాలన్నారు. ఎండకాలంలో ప్రభుత్వ పాఠశాలలతో సమానంగా అంగన్‌వాడీ కేంద్రాలకు వేసవి సెలవులు ఇవ్వాలని తెలిపారు. జీవో నెం 14, 19, 8 లను వెంటనే సవరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు డబ్బికార్ మల్లేష్, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, ఆయూబ్, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు పార్వతి నాయకురాలు ప్రమీల, తుడి అరుణ, స్వరాజ్యం బెజ్జం నాగమణి, స్వరాజ్యం, జీ. రజిత, ఝాన్సీ, రాధాబాయి, విజయ, శేషు మని, గౌసియా, చంద్రకళ, మండే వనజ, నాగమణి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.


నల్లగొండ కలెక్టరేట్

**నల్లగొండ కలెక్టరేట్ :** కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం గడిచిన ఎనిమిది ఏళ్ల పాలనలో ఐసీడీఎస్‌ను పూర్తిగా విస్మరించిందని, 60 శాతానికి బడ్జెట్‌ను తగ్గించిందని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ విమర్శించారు. తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ కార్యాలయం ముందు గురువారం సమ్మెలో భాగంగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలను ఏ ఒక్కటి నేటికీ పరిష్కరించలేదన్నారు. బడ్జెట్ తగ్గించడం ద్వారా ఐసీడీఎస్ ద్వారా పేద ప్రజలకు అందుతున్న సేవలకు ఆటంకం కలుగుతుందన్నారు. కేంద్రం తెచ్చిన నూతన జాతీయ విద్యా విధానం ఐసీడీఎస్‌కు ప్రమాదకరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయని, వాటిని పరిష్కారం చేయాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నేరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. నూతన జాతీయ విద్యా విధానం ద్వారా ఐసీడీఎస్‌ను నిర్వీర్యం చేసి, పేద ప్రజలతో పాటు, అంగన్‌వాడీ ఉద్యోగుల ఉపాధికి నష్టం కలిగించే చర్యలను మానుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నర్సింహ్మ ప్రాజెక్టు నాయకులు కే.విజయలక్ష్మి ఆర్.మంజుల, బీ.రత్న పీ.సరిత, పీ. లక్ష్మి ప్రకృతాంబ, మనిరూప, యాదమ్మ, హేమలత కృపావతి, ఆర్.కళమ్మ, వినోద, రేణుక, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.


దామరచర్ల

**దామరచర్ల :** అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు గురువారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ బైరం దయానంద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు సుబాని, కరీమా తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

● టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బసవ పున్నయ్య

**నవతెలంగాణ-మిర్యాలగూడ**



అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య డిమాండ్ చేశారు. గురువారం స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చే విషయంపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలన్నారు. గ్రామీణ విలేకరులకు మండల కేంద్రంలో పనిచేసే విలేకరులకు తక్షణమే ఇండస్థలాల ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇండ్ల స్థలాల సాధన కోసం జర్నలిస్టులు ఐక్య ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వ నిధులు పెంచాలన్నారు. ప్రమాదవశాత్తు జర్నలిస్టు మరణిస్తే ఆ కుటుంబానికి 25 లక్షల రూపాయలు పరిహారం ఇవ్వాలని కోరారు. ఈ విషయంపై ఇప్పటికే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. ఆపదలో ఉన్న జర్నలిస్టులను సంక్షేమ బోర్డు ఆదుకోవాలని కోరారు. జర్నలిస్టులపై జరిగే దాడులను అరికట్టాలని ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం దశలవారీగా ఉద్యమాలు చేస్తున్నామని తెలిపారు. అంతకుముందు ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నికైన జీ.వెంకన్న, మనోజ్, మహేష్‌లను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఆయూబ్, నియోజవర్గ అధ్యక్షులు మంద సైదులు, జర్నలిస్టులు నామిరెడ్డి నరేందర్‌రెడ్డి, నాజీముద్దీన్, వాడపల్లి రమేష్, రామకృష్ణ, నాగరాజు, అరుణ్, నాగేందర్, శ్రీనునాయక్, బాబు, హరీష్, వేణు, బాలాజీ, రమేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఇండ్లు కూల్చిన మున్సిపల్, రెవిన్యూ అధికారులు

● సీపీఐ(ఎం) ఖండన

**నవతెలంగాణ-నల్లగొండ**

పట్టణంలోని 11వ వార్డు ఇందిరమ్మ కాలనీలో పేదల నిర్మించుకుంటున్న బేస్మెంట్లను మున్సిపల్, రెవెన్యూ అధికారులు అక్రమంగా కూల్చివేయడాన్ని సీపీఐ(ఎం) తీవ్రంగా ఖండిస్తుందని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య అన్నారు.



గురువారం 11వ వార్డు ఇందిరమ్మ కాలనీలో మున్సిపల్, రెవిన్యూ అధికారులు కూల్చిన బేస్మెంట్‌లను పరిశీలించి బాధితులతో కలిసి ఆయన మాట్లాడుతూ సీపీఐ(ఎం) పోరాటాల ఫలితంగా ఆనాటి ఎమ్మెల్యే నంద్యాల నరసింహారెడ్డి భూమి కొనుగోలు ప్రభుత్వం ద్వారా చేయించి 2005లో పేదలకు పట్టాలు పంపిణీ చేశారన్నారు. వివిధ కారణాలు, ఆర్థిక ఇబ్బందులతో నాడు ఇల్లు కట్టుకోలేకపోవడంతో నేడు ప్రభుత్వం దానిని స్వాధీనం చేసుకుంటామని తెలిపిన వెంటనే పేదలు ఇల్లు నిర్మించుకోవడం కోసం బేస్మెంట్లు చేసుకుంటున్నారన్నారు. గురువారం ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా, సమాచారం తెలియజేయకుండా మిట్ట మధ్యాహ్నం జేసీబీతో మున్సిపల్ రెవెన్యూ అధికారులు వచ్చి సుమారు పది బేస్మెంట్‌లను కూల్చివేశారన్నారు. తెలంగాణ ఏర్పడి తొమ్మిది సంవత్సరాలైనా ఒక్కరికి కూడా గజం భూమి కూడా పంచలేని ప్రభుత్వం పేదల భూములను గుంజుకోవాలని చూడడం శోచనీయమన్నారు. తక్షణమే కూల్చిన బేస్మెంట్లకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ అధికారుల నిరంకుశ చర్యలకు వ్యతిరేకంగా మూడవ తేదీన మున్సిపల్ కార్యాలయం ముట్టడి చేస్తామని బాధితులంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కూలిన బేస్మెంట్లను పరిశీలించిన వారిలో 23 వ వార్డు కౌన్సిలర్ ఇంతియాజ్, కాలనీవాసులు సోమగాని దినేష్, దాసరి శంకర్, పజ్జూరి సైదులు, బాధితులు గాలి లావణ్య, మరియమ్మ, లక్ష్మమ్మ, అప్సానా, జానిమియా, లతీఫ్, రాజు, శివ, తదితరులు పాల్గొన్నారు.

**సీపీఐ(ఎం) ఖండన..**

11వ వార్డు ఇందిరమ్మ కాలనీలో పేదలు నిర్మించుకుంటున్న ఇండ్లపై దౌర్జన్యంగా మున్సిపల్ రెవెన్యూ అధికారులు దాడి చేసి కూల్చడాన్ని సీపీఐ(ఎం) పట్టణ కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశమ్, పట్టణ కార్యదర్శి ఎండీ. సలీం, పట్టణ కమిటీ సభ్యురాలు దండెంపల్లి సరోజ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పేదలకు భూములు పంచలేని ప్రభుత్వం పేదల నుండి భూములు గుంజుకోవడం అన్యాయమని, బాధితుల పక్షాన సీపీఐ(ఎం) పోరాడుతుందని పేర్కొన్నారు. మార్చి మూడున మున్సిపల్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో బాధితులంతా పాల్గొనాలని కోరారు.

## గాదే శ్రీనివాసరెడ్డి ఆశయాలను సాధించాలి

● వర్ధంతి సభలో జూలకంటి

**నవతెలంగాణ-మిర్యాలగూడ**



గాదే శ్రీనివాస్‌రెడ్డి ఆశయాలను సాధించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం రామచంద్రగూడెంలోని శ్రీనివాస్ రెడ్డి 41వ వర్ధంతి సందర్భంగా స్థూపం వద్ద పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎర్రజెండాను నమ్ముకుని అనేక ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. ఆనాడు శ్రీనివాస్‌రెడ్డి చేసిన ఉద్యమాలు నేటికీ పేద ప్రజలు గుర్తుంచుకున్నారని చెప్పారు. పార్టీ నిర్మాణం కోసం ఆయన చేసిన త్యాగాలు మరువలేనివన్నారు. కుటుంబాన్ని వదిలేసి జీవితాంతం ప్రజల కోసం పనిచేశారని, ఆయన ఆశయ సాధన కోసం కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఆయన చూపిన మార్గంలో భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు సుబ్బారావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరపల్లి వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి సతీమణి పద్మ, నాయకులు డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, రవినాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, గోవర్ధనమ్మ, సత్యనారాయణరావు, పరుశురాములు,రొంది శ్రీనివాస్, తిరుపతి రామ్మూర్తి, ఆయూబ్, రమేష్, వినోద్ నాయక్, ఊర్మిళ, అరుణ, మంద రాజు, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.



## కల్యాణలక్ష్మీ పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా

**నవతెలంగాణ-దేవరకొండ**

కల్యాణ లక్ష్మి షాది, ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా అని ఎమ్మెల్యే రమావతి రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నేరేడు గుమ్ము మండలానికి చెందిన 18 మందికి రూ. 18 లక్షల కల్యాణ లక్ష్మి చెక్కులను, చీరలను, లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మహిళలను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నరసింహ, వైస్ చైర్మెన్ రహత్ అలీ, జెడ్పీటీసీ కేతావత్ బాలునాయక్, లోకసాని తిరుపతయ్య, టీవీఎన్.రెడ్డి, రవీందర్, బొడ్డుపల్లి కృష్ణ, జవహర్లాల్, రాజు, బావోజీ, తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

● సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల

● గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ మోడీ దిష్టిబొమ్మ దహనం


నకిరేకల్

**నవతెలంగాణ-నకిరేకల్**

పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల డిమాండ్ చేశారు. పెంచిన గ్యాస్ ధరలను నిరసిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఇప్పటికే నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి మళ్లీ గ్యాస్ ధరలు పెంచి ప్రజలపై భారాన్ని మోపుతున్నారని విమర్శించారు. గ్యాస్ ధరలు తగ్గించని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్, టౌన్ కార్యదర్శి వంటపాక వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, మహిళా సంఘం నాయకురాలు నాగమణి, పన్నాల శశికళ, కంబాలపల్లి సోమయ్య పాల్గొన్నారు.

**నల్లగొండ :** పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని 5వ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో పెంచిన గ్యాస్ ధరల నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక సార్లు గ్యాస్ ధరలు పెంచడం జరిగిందన్నారు. మధ్యతరగతి కుటుంబాలకు నడ్డి విరిచినపనైందని తెలిపారు. ఇప్పటికే నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి మళ్లీ గ్యాస్ ధరలు పెంచి ప్రజలపై భారాన్ని మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెంచిన గ్యాస్ ధరలు వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఐద్వా పట్టణ కార్యదర్శి భూతం అరుణకుమారి మాట్లాడుతూ పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలన్నారు. గ్యాస్ ధరలు తగ్గించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా పట్టణ కమిటీ సభ్యులు సాబేర బేగం, కట్ట ఎల్లమ్మ తాహెరా, గాయత్రి, జ్యోతి, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

**42వ వార్డులో...**


నల్లగొండ ఐద్వా ఆధ్వర్యంలో

ప్రజలపై భారం మోపుతున్న గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యురాలు తుమ్మల పద్మ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని సీపీఐ(ఎం) ఆర్టీసీ కాలనీ శాఖ ఆధ్వర్యంలో 42 వార్డులో పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగాతుమ్మల పద్మ మాట్లాడుతూ ప్రస్తుత కరోనా కష్టకాలంలో ప్రజలు ఉపాధి కోల్పోయి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న సమయంలో గ్యాస్ ధరలు ప్రజలకు గుదిబండగా మారాయని తెలిపారు. గ్యాస్ కొనలేక మహిళలు కట్టెల పొయ్యి శరణ్యమని గ్యాస్ పక్కకు వేసే పరిస్థితి వచ్చిందన్నారు. ప్రభుత్వం వెంటనే పెంచిన గ్యాస్ ధరలను


నల్లగొండ 42వ వార్డులో..

ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మహిళలను చైతన్యం చేసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యుడు గుండాల నరేష్, శాఖ సహాయ కార్యదర్శి మాటూరు సునీత, జీ.పద్మ, వెంకటమ్మ, మాటూరు ఎట్టమ్మ, జయశ్రీ, స్వరూప, అంతమ్మ, విజయ, అక్షిత, ఫాతిమా, తదితరులు పాల్గొన్నారు.

**సీపీఐ (ఎంబీఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో**

కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్ ధరలను అమాంతంగా గృహ వినియోగదారులకు రూ.50, కమర్షియల్ 350 లకు పెంచడాన్ని వ్యతిరేకిస్తూ సీపీఐ (ఎంబీఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద రాస్తారోకో నిర్వహించి కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ సీపీఐ (ఎంబీఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఇందూరు సాగర్, ఐఎఫ్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మిడి నగేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బీవీ.చారి, పీడీఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి పోలె పవన్, జిల్లా నాయకులు బొంగరాల నర్సింహ,సీపీఐ (యం.యల్) న్యూడెమోక్రసీ, నాయకులు రావుల వీరేష్, కత్తుల చంద్రశేఖర్, దాసరి నర్సింహ,మామిడాల ప్రవీణ్, నాంపల్లి శంకర్, నర్సింహ,


చిట్యాలటౌన్

బొమ్మపాల అశోక్, రాంనగర్ శంకర్, మోదీకట్టి సురేందర్, మహేష్, చింత యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

**చిట్యాలటౌన్ :** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండరు ధరలు తగ్గించాలని ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల పట్టణ కేంద్రంలోని శివాజీ నగర్ కాలనీలోకి అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం( ఐద్వా) ఆధ్వర్యంలో గురువారం గ్యాస్ ధరల పెంపును వ్యతిరేకిస్తూ కట్టెల పొయ్యి, ఖాళీ సిలిండరులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ నిరసన కార్యక్రమంలో మహిళా సంఘం మండల నాయకురాలు కందుల అనిత, బొడిగె పూలమ్మ, జిట్ట రమాదేవి, మనీషా, బొలుగూరి యాదమ్మ, గట్టు అండాలు, జనగాం పావని, మనీలా, యాదమ్మ



నల్లగొండ

ప్రియాంక, లత, గండమల్ల ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

**చండూర్ :**

బీజేపీ మోడీ ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలని సీపీఐ మండల కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్ అన్నారు. గురువారం సీపీఐ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు . ఈ సమావేశంలో సీపీఐ జిల్లా ఏఐటీయూసీ అధ్యక్షుడు దోటి వేంకన్న ,సీపీఐ నాయకులు బండమీద వెంకన్న, జెల్ల శ్రీను, దోటి యాదయ్య, దోమలు శ్రీను,భూతరాజు శీను తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల బచావో తెలంగాణ సదస్సును విజయవంతం చేయండి

**నవతెలంగాణ-నల్లగొండ**

తెలంగాణగా మార్చిన విధానాన్ని, ప్రశ్నించే తెలంగాణ ఉద్యమకారులను అణచివేస్తున్న విధానాన్ని, ఈ నియంతృత్వ ప్రభుత్వాన్ని పారదులుటకు మిలియన్ మార్చ్ స్ఫూర్తితో తెలంగాణ బచావో సదస్సును సకలజనులందరూ పాల్గొని విజయవంతం చేయాలని నల్లగొండ జిల్లా తెలంగాణ జన సమితి అధ్యక్షులు పన్నాల గోపాల్‌రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కార్యాలయంలో సదస్సుకు సంబంధించి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి మిలియన్ మార్చి ఇంధనంగా నిలిచిందని, మిలియన్ మార్చి జరిగి మార్చి పదికి 12 సంవత్సరాలు పూర్తి అవుతుతుందని దానికి కొనసాగింపుగానే మార్చి 10న హైదరాబాదులో బాగ్ లింగంపల్లిలో వీఎస్టీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉద్యమంలో ఉద్యోగులు, పెన్షనర్లు ముందు వరుసలో ఉన్నారు. వారికి ప్రతి నెల 15వ తేదీ వరకు వేతనాలు రావడంలేదు..ధనిక తెలంగాణను దోచుకు తింటున్న కేసీఆర్ కుటుంబం, అప్పుల తెలంగాణగా మార్చిన కేసీఆర్‌ను గద్దెదించే వరకు ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మారేబోయిన శ్రీధర్, జిల్లా ఉపాధ్యక్షులు సాతీరుయాదయ్య, జిల్లా కార్యదర్శి పులి పాపయ్య, విద్యార్థి జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దీరావత్ వీరనాయక్, యువజన జన సమితి జిల్లా అధ్యక్షులు మేకల శివ, జిల్లా నాయకుడు ఎరుకల మల్లేష్, సుంకరబోయిన మహేష్, పులిగిల్ల సురేష్, సైదానాయక్, ఏడుకొండలు, దోమలపలి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఐసీటీ హైదరాబాద్ ప్రపంచ స్థాయి పరిశోధనలకు కేంద్రం

● డైరెక్టర్ డాక్టర్ డీ.శ్రీనివాసరెడ్డి

**నవతెలంగాణ-నార్కట్‌పల్లి**



ప్రభుత్వ రంగ సంస్థగా ఐఐసీటీ హైదరాబాద్ ప్రపంచ స్థాయి పరిశోధనలకు కేంద్రంగా, గొప్ప ఆవిష్కరణలు చేస్తూ పేటెంట్లు కలిగి ఉండడం మనందరికీ గర్వ కారణం అని రసాయన శాస్త్రం ఐఐసీటీ డైరెక్టర్ డాక్టర్ డీ. శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం రసాయన శాస్త్రం విభాగం, ఎంఎస్ఎన్ లేబరేటరీస్ హైదరాబాద్ వారి సహకారంతో గురువారం రసాయన శాస్త్రంలో పరిశోధనలు రీతులు, ఎదుర్కొంటున్న సవాళ్లు అనే అంశంపై జరిగిన ఒక్కరోజు జాతీయ స్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా ఐఐసిటి డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రసాయన శాస్త్ర ఫలాలు మన నిత్య జీవితంలో విడదీయరాని అనుబంధం కలిగి ఉందన్నారు. ఐఐసీటీలో రసాయన శాస్త్రంలో జరుగుతున్న పరిశోధనలు, పరిశోధకులకు అందించే సదుపాయాలను సవివరంగా విద్యార్థులకు వివరించారు.

**రసాయన శాస్త్రానికి ఉజ్వలమైన భవిష్యత్తు**

**ఉప కులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి**

ఉప కులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ రసాయన శాస్త్రానికి ఉజ్వలమైన భవిష్యత్తు ఉన్నదని అధ్యాపకులుగా, పరిశోధకులుగా సొంత పారిశ్రామికవేత్తలుగా ప్రపంచ స్థాయిలో నిలబెట్టే గలిగే శక్తి రసాయన శాస్త్రానికి కలదని పేర్కొన్నారు. అందుకు ఎంఎస్ఎన్ రెడ్డి లేబరేటరీస్ వ్యవస్థాపకులు ఎంఎస్ఎన్ రెడ్డిని ఉదహరిస్తూ విద్యార్థులకు వివరించారు. ఆచార్య విద్యుల్లత తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం వారు మాట్లాడుతూ డాకింగ్స్, బయోలాజికల్ మాలిక్యూల్, కంప్యూటర్ ఆధారిత డ్రగ్ రూపకల్పన అంశాలను విద్యార్థులకు వివరించారు. ఆచార్య వెంకట రమణారెడ్డి జేఎన్‌టీయూ హెచ్, పర్యావరణహిత రసాయన శాస్త్ర అవసరాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఆర్.ఎస్ అన్నపూర్ణ బుట్టి, కార్యక్రమ కోఆర్డినేటర్ ఆచార్య వసంత, కన్వీనర్ డాక్టర్ వై.ప్రశాంతి, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ దోమల రమేష్, డాక్టర్ రూప, డాక్టర్ కళ్యాణి, డాక్టర్ జ్యోతి, డాక్టర్ చారి, శ్రీధర్, తిరుపతి, అమరేందర్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**నవతెలంగాణ-నకిరేకల్**

ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు రెండో విడత శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ గుడుగుంట్ల లక్ష్మమ్మ శంభయ్య పేర్కొన్నారు. గురువారం మండలంలోని మండల పురం గ్రామంలో కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## మంచి మిత్రున్ని కోల్పోయాం

● మాజీ మంత్రి జానారెడ్డి



**పెద్దవూర :** కాంగ్రెస్ సీనియర్ నేత జిల్లా నాయకులు కర్నాటి కోటిరెడ్డి (77) మరణించారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్ అపోలో ఆస్పత్రిలో చికిత్స పొంది వారం రోజుల క్రితం కోలుకొని ఇంటికి తీసుకొచ్చారు. అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు. తీవ్ర అనారోగ్యంతో మూడు నెలలపాటు ఆస్పత్రిలో ఉన్న కోటిరెడ్డి ఇటీవలే కొంత కోలుకొని పెద్దవూరలోని తన ఇంటికి తిరిగి వచ్చారు. గురువారం ఉదయం ఆయన మృతి చెందారు. మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి ఇంటికి వెళ్లి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంభ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా జానారెడ్డి మాట్లాడుతూ అలిపిరి లేకుండా కాంగ్రెస్ పార్టీలో చురుగ్గా పనిచేశారని ఆయన లేనిలోటు పార్టీకి తీరని లోటని, మంచి మిత్రున్నీ కొల్పాయమని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన వెంట మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, మండల అధ్యక్షులు పబ్బు యాదగిరిగౌడ్, కూన్‌రెడ్డి వెంకట్‌రెడ్డి, పాపిరెడ్డి, పన్‌రెడ్డి రాంరెడ్డి, లక్ష్మారెడ్డి, తదితరులు ఉన్నారు.



## కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందజేత



తిరుమలగిరి: తిరుమలగిరి మండలం కస్తూరిబా పాఠశాల , వివిధ గ్రామాల పాఠశాలలకు విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన కస్తూరి ఫౌండేషన్ని తిరుమలగిరి మండలం తాటిపాముల, తొండ,జలాలపురం, వెలిశాల,గుండెపురి గ్రామల్లోనీ జిల్లా పరిషత్ పాఠశాలల ల్లో కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీ చరణ్ సహకారంతో పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కస్తూరి ఫౌండేషన్ సభ్యులు శ్రీ మహేష్ , నవీన్ రెడ్డి , పోరెళ్ల విప్లవ కుమార్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల రాజకీయ రిజర్వేషన్ కొరకు ఐక్యంగా పోరాడుదాం

నవ తెలంగాణ -నేరేడుచర్ల

మహిళల రాజకీయ రిజర్వేషన్ కోసం ఐక్యంగా పోరాడుదాం అని సీపీఐ మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మి, జిల్లా అధ్యక్షురాలు ఉ పుతల కోటమ్మ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవవరం మల్లీశ్వరి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్స వా ల లో భాగంగా మండల కేంద్రంలో మహిళా సమాఖ్య పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడారు. పార్లమెంటులో మహిళల రాజకీయ రిజర్వేషన్ కోసం 30ఏండ్లుగా రాజీలేని పోరాటం కొనసాగిస్తున్నప్పటికీ పాలకులకు చీమకుట్టినట్లైనా లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ, నూతన కమిటీ నర్సమ్మ, పద్మ సైదమ్మ కృష్ణకుమారి, లక్ష్మమ్మ, కమలమ్మ,రవళి ఆశ, స్వాతి, పూజిత పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం పెంచిన వంటగ్యాస్ ధరను వెంటనే ఉపసంహరించుకోవాలి



• సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి

నవతెలంగాణ-సూర్యాపేట

కేంద్ర ప్రభుత్వం ఇష్టానుసారం పెంచిన వంట గ్యాస్ ధరను వెంటనే ఉపసంహరించు కోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ పై పెంచిన రూ. 50 రూపాయలను ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేస్తూ గురువారం స్థానిక వాణిజ్య భవన్ సెంటర్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఎనిమిదేళ్ల క్రితం రూ. 400 ఉన్న వంట గ్యాస్ సిలిండర్ ధరను రోజురోజుకు పెంచడం మూలంగా పేద, మధ్యతరగతి ప్రజలపై మోయలేని భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాల మూలంగా వంట గ్యాస్ ధర రూ. 1176.50లకు పెరిగిందన్నారు. దేశంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ విధానం చూస్తుంటే మహిళలను మళ్లీ కట్టెల పొయ్యి పై వంట చేసి కన్నీరు తెచ్చేలా ఉందన్నారు. జిల్లాలో మూడున్నర లక్షల పైగా ఉన్న వినియోగదారులపై 55 లక్షల అదనపు భారం పడుతుందన్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ విధానాల మూలంగా పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెరగడంతో మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా పేద, మధ్యతరగతి ప్రజలపై వంటగ్యాస్ భారం పడటంతో పెరిగిన ధరలతో ప్రజలు తల్లడిల్లుతున్నారని పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు ఇచ్చే బహుమానం ఇదేనా అని మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రపంచంలో ఏ దేశంలో లేని విధంగా మన భారతదేశంలో అధిక ధర కు వంట గ్యాస్ ధర పెంచడం సిగ్గుచేటని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన వంటగ్యాస్ ధర తగ్గించే వరకు ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆమె హెచ్చరించారు. అంతకు ముందు సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయం నుండి వాణిజ్య భవన్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, మట్టి పెళ్లి సైదులు, కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్, వేల్పుల వెంకన్న, మద్దెల జ్యోతి ,పులుసు సత్యం



,వీరబోయిన రవి ,ప్రజా సంఘాల జిల్లా నాయకులు రాంబాబు, మందడి రామ్ రెడ్డి ,వల్లపు దాసు సాయికుమార్ ,సాన బోయిన ఉపేందర్ ,అర్వపల్లి లింగయ్య, వజ్జ శ్రీనివాస్, షేక్ జహంగీర్ ,కొండేటి ఉపేందర్, ఎరుకల సైదులు, నాగరాజు, చిత్రం భద్రమ్మ ,నల్ల మేకల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

వంట గ్యాస్ ధర పెంచిన కేంద్రంపై భగ్గు మన్న బీఆర్ఎస్ మహిళలు,

కథం తొక్కిన మహిళలు,

పెరిగిన గ్యాస్ ధరలపై తెలంగాణ మహిళలు ఆందోళన బాట పట్టారు. కేంద్రప్రభుత్వం విధానాలపై ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన పిలుపుతో పాటు, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ మహిళా విభాగం నేతలు గురువారం సూర్యాపేటలో భారీ నిరసన చేపట్టారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ నుండి మొదలైన మహిళల నిరసన ప్రదర్శన శంకర్ విలాస్,యం జి రోడ్,తెలంగాణా తల్లి విగ్రహం మీదుగా కొత్త బస్ స్టాండ్ వద్దకు చేరుకుంది.పెంచిన గ్యాస్,ధరల కు నిరసనగా కట్టెల పొయి పై వంట చేసి తమ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మున్సిపల్ చైర్మెన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యావసర ధరలను పెంచుతూ సామాన్య ప్రజల నడ్డి విరుస్తుందని మండిపడ్డారు.మహిళలు రోజూ వినియోగించే గ్యాస్ ధరను ఒక్కరోజులో రూ.50కి పెంచడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా ప్రజాప్రతినిధులు, వార్డు కౌన్సిలర్లు, టిఆర్ఎస్ పార్టీ మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.





ఆత్మకూరు ఎస్ :కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధరలను అమాంతంగా గృహ వినియోదారులకు 50 కమర్షియల్ 350 లకు పెంచడానికి వ్యతిరేకిస్తూ సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ పి ఓ డబ్ల్యు పి వై ఎల్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని తుమ్మల పెన్పడు గ్రామం లో నిరసన తెలిపారు..ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకులు అలుగువెల్లి వెంక రెడ్డి ,పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి కంచర్ల నర్సక్క, పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు నల్లగొండ నాగయ్య మండల కార్యదర్శి కలం చర్ల శ్రీను,తదితరులు పాల్గొన్నారు.



హుజూర్ నగర్‌టౌన్: కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను డిమాండ్ చేశారు. గురువారం స్థానికంగా సీఐటీయూ ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై వంటగ్యాస్, ఖాళీ సిలిండర్లతో బైటాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజలపై పన్నుల బారాల మోపుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. రూ. 400 లు ఉన్న గ్యాస్ ధరను రూ.1255లకు పెంచి వంట గ్యాసను పేదలకు దూరం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిట్టల నాగేశ్వరావు, శీలం వెంకన్న , బత్తిని అక్కమ్మ, దాసరి సుభద్ర, శీలం సావిత్రి, చాగంటి ప్రమీల, సవడం నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



పెన్‌పహాడ్:కేంద్ర ప్రభుత్వం ఇష్టానుసారంగా పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రణపంగ కృష్ణ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ఖాలి గ్యాస్ సిలిండర్‌తో నిరసన తెలియచేశారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు, నాయకులు వెంకన్న ఏలియా, పుష్ప, మైసయ్య, రంగయ్య, రవి, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ రూరల్ :పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలి అని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం అన్నారు. గురువారం హుజూర్‌నగర్ పట్టణం లోని 10వ వార్డులో దుగ్గి అన్నపూర్ణ, ఇందిరాల సురేఖ ఆధ్వర్యంలో గ్యాస్ ధరల పెంపునకు నిరసనగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఇందిరాల పుల్లమ్మ, సావిత్రమ్మ, అమరబోయిన వెంకటమ్మ, పచిపాల వెంకట్రాములు, దేవరం బద్రమ, దుగ్గి వెంకటమ్మ, రేణుక, కల్పన, కామ్మగారు, హస్సేనమ్మ, ఇందిరాల కలావతి, కుమారి, వెంకటయ్య, విజయ లక్ష్మి, గూడేపు ప్రభావతి, దుర్గమ్మ, ప్రియాంక, సైదమ్మ పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ మండలం శ్రీనివాసపురం గ్రామంలో నిరసనగా కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరను వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఐ(ఎం) హుజూర్‌నగర్ మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ డిమాండ్ చేశారు. గురువారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్‌పై పెంచిన రూ.50లను ఉపసంహరించుకోవాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు తంగేళ్ల వెంకటచంద్ర, నూకల లక్ష్మీనరసమ్మ, శాఖ కార్యదర్శి మాడూరి నరసింహాచారి, తంగిళ్ళ గోపరాజు, శాఖమూడి శశికళ, నూకల శేషమ్మ, బంగారు, నరసమమ అన్నపూర్ణ, నూకల వెంకటమ్మ,సైదమ్మ, భద్రమ్మ, నూకల అంజయ్య పాల్గొన్నారు.

## సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు కోటేశ్వరావు మృతి





నవతెలంగాణ- నేరేడుచర్ల

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు నందమూరి కోటేశ్వరావు బుధవారం పెంచికల్ దిన్న గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ,మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి , ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిమల్లు లక్ష్మి ఆయన పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందమూరి కోటేశ్వరావు మొదటి నుండి కమ్యూనిస్టుగానే ఉంటూ 1970-80 దశకంలో పెంచికల్ దిన్న గ్రామ సర్పంచ్ గా పనిచేశారని, ఆయన కడదాకా కమ్యూనిస్టుగా బతికారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి కొలిశెట్టి యాదగిరిరావు, నెమ్మిది వెంకటేశ్వర్లు, కోట గోపి, అనంత ప్రకాష్, కొదమగుండ్ల నగేష్, సిరికొండ శ్రీను, అల్వాల శ్రీధర్, నందమూరి బాబురావు, అరి బండి ప్రసాద్ రావు, గంగారాధమ్మ, సత్యవతి, బొప్పన రానమ్మ, రాములమ్మ తదితర సిపిఎం నాయకులు సానుభూతిపరులు పాల్గొన్నారు.

## ప్రమాద ఘటనల్లో ప్రాణాలు కాపాడుదాం

•ఎస్పీ రాజేంద్రప్రసాద్

నవతెలంగాణ-సూర్యాపేట





ప్రమాద సమయంలో గుండె కొట్టుకోవడం స్తంభించినప్పుడు లేదా ఊపిరితిత్తులు శ్వాస తీసుకోని స్థితిలో ఉన్ననప్పుడు వారి ప్రాణాలు కాపాడడానికి హృదయశ్వాసకోశ పునరుజ్జీవన చర్య అనేది చాలా ఉపయోగపడుతుందని ఎస్పీ రాజేంద్రప్రసాద్ అన్నారు .హృదయశ్వాసకోశ పునరుజ్జీవన చర్య కార్డియోపల్మోనరీ రిససిటేషన్( సీపీఆర్) పై రాష్ట్ర రోడ్డు సేఫ్టీ విభాగం,జీవికె సంస్థ అత్యవసర విభాగం వారి ఆధ్వర్యంలో గురువారం స్థానిక యస్వీ డిగ్రీ కళాశాల లో పోలీసు సిబ్బందికి, విద్యార్థులకు నిర్వహించిన శిక్షణ లో ఆయన మాట్లాడారు.ఇది విద్యుత్ షాక్, నీటిలో మునిగినప్పుడు, రోడ్డు ప్రమాదాల బారిన పడ్డప్పుడు, అకస్మాత్తుగా స్పృహ కోల్పోయినప్పుడు శ్వాస తీసుకోలేక గుండె అగిన సందర్భాల్లో అప్పటికపుడు అత్యవసరంగా వెంటనే ఛాతీ మధ్యలో పలుమార్లు బలంగా నొక్కడం వల్ల ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని వివరించారు. ప్రథమ చికిత్సతో పాటుగా ఈ రకమైన సీపీఆర్ విధానం పై కూడా సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని ఆయన కోరారు. రెండు రోజుల క్రితం ఈ విధంగా చేసి ఒక ట్రాఫిక్ కానిస్టేబుల్ ఒక వ్యక్తి ప్రాణాలను కాపాడాడని ఎస్పీ ఈ సందర్భంగా గుర్తు చేశారు.సామాజిక మాధ్యమాల్లో కానిస్టేబుల్‌కు చాలా ప్రశంశలు వచ్చాయని తెలిపారు. ప్రమాద ఘటనలో ప్రతిక్షణం అత్యవసరమైనదేనని అత్యంత వేగంగా స్పందించి ప్రజల ప్రాణాలు కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని పేర్కొన్నారు. జిల్లా పోలీసు సిబ్బంది అందరికీ ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని చెప్పారు. శ్రద్ధగా శిక్షణ పై నైపుణ్యం తెచ్చుకొని అత్యవసర సమయాల్లో ప్రమాదంలో ఉన్న ప్రజలను కాపాడాలని కోరారు.ఎంతో ఉపయోగ కరమైన ఇలాంటి శిక్షణను అందించిన వచ్చిన రాష్ట్ర రోడ్డు సేఫ్టీ పోలీస్ విభాగం, జీవీ ఎమర్జెన్సీ విభాగం వారికి ఎస్పీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పోలీసు రోడ్ సేఫ్టీ డీఎస్పీ చంద్రబాను, సూర్యాపేట సబ్ డివిజన్ డీఎస్పీ నాగభూషణం,జి.వి.కె ఎమర్జెన్సీ సంస్థ డాక్టర్ మధుసూధన్,ఎసై లు విష్ణు మూర్తి, శ్రీకాంత్, నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## క్రమశిక్షణ గల విద్యతోనే సమాజంలో ఉన్నత స్థాయి



•భవిష్యత్తు అంతా వృత్తి విద్య కోర్సులదే

•డీఎస్పీ నాగభూషణం

నవతెలంగాణ -సూర్యాపేటకలెక్టరేట్

క్రమశిక్షణ గల విద్యతోనే విద్యార్థులు సమాజంలో ఉన్నత స్థాయికి ఎదుగుతారని సూర్యాపేట డీఎస్పీ నాగభూషణం అన్నారు.గురువారం స్థానిక పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన లక్ష్మీ వెంకట సాయి వొకేషనల్ కళాశాల నాలుగవ వార్షికోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.ప్రస్తుతం డాక్టర్ ఇంజనీరింగ్ కోర్సుల కంటే వృత్తి విద్య కోర్సులకు ఆదరణ ఎక్కువగా ఉందని వృత్తి విద్య కోర్సులు పూర్తిచేస్తే జీవితంలో ఎలాగైనా నిలదొక్కుకోవచ్చని అన్నారు. విద్యార్థులు జీవితంలో లక్ష్యాన్ని ఎంచుకొని కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు.జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కృష్ణయ్య మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు కళాశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు.కళాశాల కరస్పాండెంట్ బాల గౌడ్ మాట్లాడుతూ తమ కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రమశిక్షణ గల విద్యను అందిస్తూ ఎప్పటికప్పుడు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులు బాగా చదివి రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో ర్యాంకులు తెచ్చుకుంటే కళాశాల తరపున నగదు బహుమానము అందిస్తానని ప్రకటించారు.అనంతరం రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు 10,000 చొప్పున నగదు సహాయాన్న అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ రామ్మూర్తి యాదవ్, కళాశాల చైర్మన్ విజయలక్ష్మి, ప్రిన్సిపల్ కళ్యాణి, డిఈసి మెంబర్లు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## రేపటి తరానికి మార్గదర్శకులే నేటి విద్యార్థులు



•జెడ్పీటీసీ డాక్టర్ కొప్పుల సైదిరెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

రేపటి తరానికి మార్గదర్శకులే నేటి విద్యార్థులని జెడ్పీటీసీ డాక్టర్ కొప్పుల సైదిరెడ్డి, గ్రామ సర్పంచ్ సుజాత అంజిరెడ్డి అన్నారు. ఎంపీపీఎస్ అమరవరం పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా జెడ్పీటీసీ డాక్టర్ కొప్పుల సైదిరెడ్డి, గ్రామ సర్పంచ్ సుజాత అంజిరెడ్డి హాజరై మాట్లాడారు. రేపటి భవిష్యత్తుకు మార్గదర్శకులు నేటి విద్యార్థులే అని తెలియజేశారు. విద్యార్థులు ఈ స్థాయి నుండి అనేకమైనటువంటి నైపుణ్యాలను నేర్చుకోవాలని వినూత్న కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌గా తోట నవ్యశ్రీ, జిల్లా విద్యాశాఖ అధికారిగా నవీన్, మండల విద్యాధికారిగా మహేశ్వరి, ప్రధానోపాధ్యాయులుగా కావ్య, వారి పాత్రలను పోషించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మామిళ్ళ శ్రీనివాస్‌రెడ్డి, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్‌పర్సన్ రమేష్, ఉపాధ్యాయులు బొప్పని విజయ్‌కుమార్, కాచవరపు పురుషోత్తమరావు, ముక్కా సోమశేఖర్, పీ. వెంకటరమణరావు, షేక్ సైదాబీ, సీఆర్పీ సైదులు, ఎల్‌డిప హలీం, మేసెంజర్, జయరాజు పాల్గొన్నారు.

## మాయమాటలతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి

•టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిపటేల్ రమేష్ రెడ్డి

నవ తెలంగాణ -ఆత్మకూరు ఎస్



పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో మన బ్రతుకులు మారుతాయని ఆశించాం కానీ ముఖ్యమంత్రి కుటుంబం,మంత్రి జగదీశ్వర్ రెడ్డి కుటుంబం మాత్రమే బాగుపడ్డాయని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిపటేల్ రమేష్ రెడ్డి విమర్శించారు.గురువారం మహా పాదయాత్ర లో భాగంగా 18వ రోజు బొప్పారం నుండి పాదయాత్ర ప్రారంభించి మిడతనపల్లి,మక్త కొత్తగూడెం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ . తెలంగాణ సెంటిమెంట్ తో అధికారంలోకి వచ్చిన జగదీశ్వర్ రెడ్డి ఏనాడైనా గ్రామాల లోకి వచ్చారా అని ప్రశ్నిస్తున్నమన్నారు.ఈ కార్యక్రమం లో సిఎచ్ గోపాల్ రెడ్డి, రమణారెడ్డి, నామ ప్రవీణ్,పానుగంటి మల్లారెడ్డి, స్వామి నాయుడు, అరవింద్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి,గంగయ్య, నరేష్ యాదవ్, సత్యం, లింగయ్య,గుర్వయ్య,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి



నవతెలంగాణ-చిలుకూరు

పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు అన్నారు. గురువారం మండలంలోని మాధవ గూడెం గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వ క్యాంపియన్ ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం తన ఎన్నికల వాగ్దానంలో ఇచ్చిన పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇల్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని కొన్ని గ్రామాలలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం చేసి నేటి వరకు పంపిణీ చేయడంలో కేసీఆర్ ప్రభుత్వం విఫలమైందన్నారు కేసీఆర్ ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేయకపోతే వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పంపిణీ చేస్తామని హెచ్చరించారు. మోడీ విధానం వలన ప్రజలపై అనేక భారం పడుతుందన్నారు పెరిగిన ధరలతో సామాన్యులు బతకలేని స్థితిలో ఉన్నారన్నారు కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కార్యాచరణ రూపొందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నారసాని వెంకటేశ్వర్లు, మాదాసు ఈదయ్య, తమలపాకుల అర్జున్, కత్తి ముత్తమ్మా తదితరులు పాల్గొన్నారు.

## సీసీరోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ -తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపల్ పరిధిలోని 5వ వార్డు ( పద్మశాలి కాలనీ )లో సీసీ రోడ్డు పనులను గురువారం బీఆర్ఎస్ మండల నాయకులు పోతరాజు కృపాదనం ,మోడెపు వీరన్న ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేడ వెంకన్న, వంగరి బ్రహ్మం ,తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

**నవతెలంగాణ -భువనగిరిరూరల్**

మండలంలోని బస్వాపురం గ్రామంలో గ్రామానికి చెందిన పిట్టల అశోక్‌కు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సహకారంతో సీఎం సహాయ నిధి కింద మంజూరైన రూ.48వేల చెక్కును గురువారం లబ్దిదారుడికి ఎంపీపీ నారాల నిర్మల వెంకటస్వామి యాదవ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కస్తూరి మంజుల శ్రీశైలం, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఉడుత రామచంద్రయ్య,గ్రామ ఉప సర్పంచ్ మచ్చ కరుణ-తిరుపతి,మదర్ డైరీ బోర్డ్ డైరెక్టర్ కస్తూరి పాండు,మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎనబోయిన సత్యనారాయణ,కార్యదర్శి మర్రి వెంకటేష్,మాజీ పాల సంఘం చైర్మన్ ఉడుత శ్రీశైలం,రాసాల శ్రీశైలం,వార్డు సభ్యులు ఉడుత సాయిబాబు,మచ్చ బిక్షపతి,మహిళా మండలి అధ్యక్షురాలు దుర్గపతి చంద్రమ్మ పాల్గొన్నారు

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

**నవతెలంగాణ -ఆలేరుటౌన్**

రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిహెచ్సి డాక్టర్ నవీన్ కుమార్ , ఆరవ వార్డు కౌన్సిలర్ రాయపురం నరసింహులు అన్నారు. పురపాలక సంఘం బహదూర్ పేట ఆరో వార్డులో కంటి వెలుగు కార్యక్రమాన్ని కౌన్సిలర్ రాయపురం నరసింహులు ప్రారంభించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు అధ్యక్షులు కూళ్ల వెంకటేష్, వార్డు అధ్యక్షులు బాలయ్య దొంతుల సరేష్, కూళ్ల శ్రీశైలం, బంద్రు రాజ మల్లయ్య, కూళ్ళ సిద్ధులు,డాక్టర్ అనుశ్రీ, మనిషా, ఉమా, సూపర్వైజర్ యాకయ్య, ఏఎన్ఎం స్వర్ణ, అనిత, ఆశా వర్కర్ మంజుల తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

- అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. జయలక్ష్మి
- రెండో రోజు అంగన్వాడీల సమ్మె
- కలెక్టర్ కార్యాలయం ఎదుట వందలాది మందితో ధర్నా

**నవతెలంగాణ- భువనగిరిరూరల్**





కేంద్ర బీజేపీ, రాష్ట్ర బీఆర్ఎస్ ప్రభుత్వాలు అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలో గ్రాట్యుటీ చట్టాన్ని అమలు చేయాలని అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. జయలక్ష్మి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండో రోజైన గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఆఫీస్ ఎదుట వందలాది మందితో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 4 లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, ఐసీడీఎస్ కు కేంద్రం బడ్జెట్ పెంచాలని, నూతన జాతీయ విద్యావిధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీచర్లతో సమానంగా అంగన్వాడీ ఉద్యోగులకు వేతనం, పెన్షన్, ఇఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. కేంద్రం పెంచిన వేతనాలను వెంటనే చెల్లించాలన్నారు. బకాయిపడ్డ టీఏ, డీఏలకు వెంటనే నిధులు విడుదల చేయాలన్నారు. మూడు నెలల పీఆర్సీ ఏరియర్స్ ను వెంటనే ఇవ్వాలన్నారు. టీచర్స్, హెల్పర్స్ ల మధ్యనున్న వేతన వ్యత్యాసాన్ని తగ్గించాలన్నారు. మినీ టీచర్స్‌ను ఎలాంటి షరతులు లేకుండా మెయిన్ టీచర్స్‌గా గుర్తించాలన్నారు. జీఓ నెం 14, 19, 8 లను వెంటనే సవరించాలన్నారు. వేసవిలో ప్రభుత్వ పాఠశాలలకు ఇస్తున్నట్లుగా అంగన్వాడీ సెంటర్స్‌కు వేసవి సెలవులివ్వాలన్నారు. ఎన్‌హెచ్‌టీఎస్ యాప్‌ను పూర్తిగా రద్దు చేసి కేవలం పోషన్ ట్రాకర్ మాత్రమే కొనసాగించాలన్నారు. అంగన్వాడీ ఉద్యోగులందరికి ఆసరా, కళ్యాణలక్ష్మి, డబుల్ బెడ్ రూమ్ తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయాలన్నారు. మూడు సంవత్సరాలకు సంబంధించిన బియ్యం రవాణా చార్జీలను వెంటనే చెల్లించాలన్నారు. అంగన్వాడీ ఉద్యోగులకు అంత్యక్రియల సందర్భంగా రూ. 50 వేలు ఇవ్వాలన్నారు. ప్రమాదబీమా సౌకర్యం కల్పించాలన్నారు. బకాయిపడ్డ ఇంక్రిమెంట్, ఇన్‌చార్జి అలవెన్స్ లు చెల్లించాలన్నారు. ఆరోగ్యలక్ష్మి మెనూ చార్జీలను పిల్లలకు రూ ఐదు, గర్భిణులకు, బాలింతలకు రూ పది రూపాయలకు పెంచాలన్నారు. అంగన్వాడీ ఉద్యోగులకు హెల్త్ కార్డులతో పాటు వేతనంతో కూడిన మెడికల్ సెలవులు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూజిల్లా అధ్యక్షులు కల్లూరి మల్లేశం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దాసరి పాండు, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బూరుగు స్వప్న, చిలువేరు రమాకుమారి, జిల్లా సహాయ కార్యదర్శి బోడ భాగ్య, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశం, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్, నాయకులు సంగి రాజు, నాయకులు సఫియా, పద్మ, షాహెద, శోభ, వసంత, జయప్రద, సునిత, భాగ్య, అనురాధ, కళ్యాణి, కవిత, సంతోష, భాగ్యలక్ష్మి, ఉమ, రాధిక, రమ్య, భూలక్ష్మి, జంగమ్మ, జయమ్మ, మాధవి, మంజుల పాల్గొన్నారు.

## పెంచిన గ్యాస్ ధరల పై గ్రామీణ, మండల స్థాయిలో నిరసనలు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్

**నవతెలంగాణ - భువనగిరి**



కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం గ్యాస్ ధరను పెంచి మరొక్కసారి సామాన్యుల మీద ధరల భారాన్ని మోపిందని పెరిగిన గ్యాస్ సిలిండర్ ధరతో సామాన్యులు జీవనం సాగించే పరిస్థితి లేదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్ అన్నారు. పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని పెరిగిన గ్యాస్ ధరలు నిరసిస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గ్రామీణ స్థాయిలో మండల కేంద్రాలలో నిరసనలు చేపడతామని తెలిపారు. గురువారం స్థానిక ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యవసర సరుకుల ధరలు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు విపరీతంగా పెంచుతూ పేదవారి నడ్డి విరిసే విధంగా పరిపాలన సాగిస్తుందని విమర్శించారు. గతంలో సిలిండర్ ధర రూ.1105 ఉంటే పెరిగిన 50 రూపాయల సిలిండర్ ధరతో ప్రస్తుతం రూ 1150 పెట్టి సిలిండర్ కొనుగోలు చేసే పరిస్థితి వచ్చిందన్నారు. సామాన్య కుటుంబం ధరల పెరుగుదలతో జీవనం ఎలా సాగిస్తారన్నారు. బీజేపీ ప్రభుత్వానికి పేద మధ్యతరగతి ప్రజల జీవన పరిస్థితులు పట్టవన్నారు. వెంటనే పెంచిన గ్యాస్ ధరను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నేడు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గ్రామీణ మండల స్థాయిలో నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, దాసరి పాండు పాల్గొన్నారు.

## గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలి

**నవతెలంగాణ-మోత్కూర్**



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గత తొమ్మిదేళ్లుగా వంట గ్యాస్ సిలిండర్ ధరలను పెంచి సామాన్య ప్రజలపై మోయలేని భారం వేసిందని, వెంటనే పెంచిన గ్యాస్ సిలిండర్ ధ ర ల ను ఉపసంహరించుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి డిమాండ్ చేశారు. బుధవారం మోత్కూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2014 లో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు సిలిండర్ ధర రూ.400 ఉందని, ఇప్పుడు మూడింతలు పెరిగి రూ.1170 అయ్యిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆదానీ, అంబానీ లాంటి కార్పొరేట్లకు దోచిపెట్టే చర్యలను మానుకొని పేదలపై ధరల భారం తగ్గించాలని, వెంటనే వంటగ్యాస్ పై పెంచిన ధరలను ఉపసంహరించుకొని సబ్సిడీలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. నేడు మండల కేంద్రాల్లో, గ్రామాలలో నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, జిల్లా కమిటీ సభ్యులు రాచకొండ రాములమ్మ, కందుకూరి నర్సింహ పాల్గొన్నారు.

## సంగు రవన్న ఆశయం కోసం ఉద్యమాలు

**నవతెలంగాణ - భువనగిరి**



సంగు రవీందర్ ఆశయం కోసం ఉద్యమాలు చేస్తామని సీపీఐ(ఎం) రాష్టకమిటీ సభ్యురాలు బట్టుపల్లిఅనురాధ అన్నారు. సంగు రవీందర్ 8వ వర్ధంతి సందర్భంగా స్థానిక సుందరయ్య భవనంలో ఆయన చిత్రపటానికి పూలమలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీపీఐ(ఎం) బలోపేతం చేయడానికి ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ,సిఐటియు పలు సంఘాల్లో పనిచేస్తూ పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, పట్టణ నాయకులు గద్దె నరసింహ, ఇస్మాయిల్, గంధమల్ల మాతయ్య, బందెల ఎల్లయ్య, వల్లాస్ అంజయ్య, చింతల శివ, కోటగిరి వీరబ్రహ్మం, పోకల దయానంద్, వనం గిరి, బండారు, శంకర్, ఆఫీస్ కార్యదర్శి వడ్డబోయిన వెంకటేష్ పాల్గొన్నారు.

## మళ్లీ ఎన్నికలు వస్తే తప్ప రోడ్లు పూర్తి చేయరా!

- కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి పాల్వాయి స్రవంతి

**నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం**



ఉప ఎన్నికల ముందు తవ్వి వదిలేసిన రోడ్లు పూర్తి కావాలంటే మళ్ళీ ఎన్నికలు రావాలా? అని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పాల్వాయి స్రవంతి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.గురువారం మండలములోని జనగాం గ్రామంలో పూర్తి చేయకుండా తవ్వి వదిలేసిన రోడ్లను పరిశీలించారు.ఈ రోడ్డును పూర్తి చేయకపోవడం వల్ల రోడ్డుకు ఇరువైపులా ఉన్న దుకాణం దారిలు,ప్రజలు దుమ్ము ధూళితో ఇబ్బందులు పడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మునుగోడు ఉప ఎన్నికల ప్రచారానికి వచ్చిన రాష్ట్ర మంత్రి కేటీఆర్ మునుగోడు ను దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించి అభివృద్ధి విషయంలో వివక్ష చూపడం సరికాదన్నారు.మండలంలోని జనగాం వాయిల్లపల్లి గ్రామం వరకు గుంతలు పడిన ఆర్ అండ్ బి రోడ్డు మరమ్మతు చేసేందుకు తొవ్వి పూర్తి చేయకుండా వదిలేయడం వల్ల ప్రజలు మరింత ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఆమె వెంట ఆ పార్టీ నాయకులు గడ్డం మురళీధర్ రెడ్డి, ఐ ఎన్ టీ యూ సీ నియోజకవర్గ అధ్యక్షులు ఎస్కే బడే సాబ్, మాజీ సర్పంచ్ గడ్డం శంకరయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రవి, నరేందర్ తదితరులు ఉన్నారు.

## హోమియోపతి వైద్యశాల తనిఖీ

**నవతెలంగాణ -ఆలేరురూరల్**

మండలంలోని కొలనుపాక గ్రామంలో హోమియోపతి వైద్యశాలను ఆలేరు మాజీ ఎమ్మెల్యే జెడ్పీఫ్లోర్ లీడర్ కుడుదుల నగేష్ బుధవారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వైద్యాధికారి సమయపాలన పాటించాలని సూచించారు వైద్యశాలలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. జెడ్పీటీసీ నిధుల నుండి 50వేలతో నీటి సౌకర్యాన్ని కూడా కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ నెంబర్ గౌస్ ,ఆలేరు నియోజకవర్గ ఉపాధ్యక్షులు పల్లె సంతోష్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు దూడల రమేష్ ,జిల్లా పరిషత్ విద్యా కమిటీ చైర్మెన్ రాజబోయిన కొండలు తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏలకు పేస్కేల్ జీవోను విడుదల చేయాలి

**నవ తెలంగాణ- భూదాన్ పోచంపల్లి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఏలకు పేస్కేల్ అమలు చేస్తామని హామీ ఇచ్చి హామీలను నీరుగాడ్చిందని సీఐటీయూ పోచంపల్లి మండల కన్వీనర్ మంచాల మధు అన్నారు . సీఐటీయూ ఆధ్వర్యంలో వీఆర్ఏల సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వీఆర్ఏలకు ఇచ్చినటువంటి హామీలు పే స్కేల్ జీవోను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉశయ్య అక్బర్ బాలరాజు బుచ్చయ్య ఆగమ్మ శివ రమేష్ వెంకటయ్య కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

**నవతెలంగాణ- వలిగొండరూరల్**

మండల పరిధిలోని నాతాళ్లగూడెం గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన చెక్కులను లబ్ధిదారులు కొడే సాయిలుకు రూ.44 వేలు, మోటే బుచ్చమ్మకు రూ. 38వేలు బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్వర్యంలో అందజేశారు.. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వీరమళ్ల బాలేశ్వర్, ఎంపీటీసీ మోటె నరసింహ, ఉప సర్పంచ్ పొట్టోల పార్వతమ్మ, ఆత్మ కమిటీ డైరెక్టర్ మోటే లింగస్వామి, వార్డు మెంబర్లు మోటే రాములు, ఉలిపే పాండు, కో ఆప్షన్ మెంబర్ కౌడ వీరమల్లయ్య , మోటే బుచ్చయ్య, నిమ్మల శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఓర్వలేకే రేవంత్ రెడ్డి పై దాడి

**నవతెలంగాణ -రామన్నపేట**

రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ పై ప్రజా వ్యతిరేకత పెరిగిపోవడంతో పాటు కాంగ్రెస్ పార్టీకి మంచి ఆదరణ లభిస్తుండడంతో ఓర్వలేకే బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు పాదయాత్ర చేస్తున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి పై దాడులు చేస్తున్నారని మాజీ ఎంపిటిసి సాల్వేర్ అశోక్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్ విమర్శించారు. గురువారం మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతూ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి పై జరిగిన దాడిని ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ లభిస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే రేవంత్ రెడ్డి పై దాడి చేశారని ప్రజాస్వామ్యం లో ఎవరికైనా ప్రజా సమస్యలపై యాత్రలు చేసే హక్కు ఉంటుందని వారన్నారు. ఈ సమావేశంలో మండల కిసాన్ సేన అధ్యక్షులు మొహమ్మద్ ఎజాస్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గురుకుశివ, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ మహబూబ్ అలీ, మండల యువజన కాంగ్రెస్ కన్వీనర్ మొహమ్మద్ జానీ, మండల పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు సంగిశెట్టి బాబు, మండల కాంగ్రెస్ నాయకులు అయ్యాడపు నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## హోమియోపతి డాక్టర్‌ను నియమించాలి

**నవతెలంగాణ- ఆలేరుటౌన్**

హోమియోపతి డాక్టర్‌ను యథావిధిగా ఆలేరు మండలంలో విధులు నిర్వహించేలా ఆదేశాలు జారీ చేయాలని ఆలేరు మాజీ శాసనసభ్యులు డాక్టర్ కుడుదుల నగేష్ రాష్ట్ర అడిషనల్ ఆయుష్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ లింగరాజుకు గురువారం హైదరాబాదులో ని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. మండలంలోని ప్రజల సౌకర్యార్థం హోమియోపతి డాక్టర్ గా విధులు నిర్వహిస్తున్న వైద్యులు వారంలో గురు, శుక్ర, శనివారాలలో భూదాన్ పోచంపల్లి మండలం లో డిప్యూటేషన్ పై వెళుతున్నారని వివరించారు.



# దొంగలకు, కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టడానికి పేదలపై ధరల భారం

- కేసీఆర్, కేటీఆర్ పై మాట్లాడితే నాలుక కోసి మోర్లేసి తొక్కుతాం
- మతపిచ్చి లేపుడు కాదు.. ధరలు తగ్గించడం కోసం పనిచేయండి
- తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్

**నవతెలంగాణ-మోత్కూరు**



మోత్కూరు



భువనగిరిరూరల్

దొంగలకు, లంగలకు దోచి పెట్టేందుకు, బ్యాంకులను, దేశాన్ని మోసం చేస్తున్న కార్పొరేట్లను మెప్పించేందుకు ప్రధాని మోడీ పేదలపై ధరల భారం మోపుతున్నారని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఖాళీ సిలిండర్లు, కట్టెల పొయ్యిలతో మహిళలతో కలిసి బుధవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని చెరువు కట్ట చౌరస్తాలో చేపట్టిన నిరసనలో బీఆర్ఎస్ యాదాద్రి జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ ఎన్నికలగానే ధరలు పెంచకుండా ఎన్నికలు ముగిసిన వెంటనే నిరంకుశంగా వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను విపరీతంగా పెంచి ప్రజలపై భారం మోపుతున్నారని, మోడీ ఎవరి మెప్పు కోసం పని చేస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారన్నారు. సీఎం కేసీఆర్, కేటీఆర్, కవిత గురించి గుండు, అరగుండు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లాంటోడు ఎక్కువ మాట్లాడితే నాలుక కోసి మోర్లేసి తొక్కుతామని హెచ్చరించారు. దేశానికి దిక్సూచిలా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుంటే కేంద్ర ప్రభుత్వం సహకరించకపోగా సీఎం కేసీఆర్ కాళ్లలో కట్టె పెట్టి అడ్డం పడుతుందన్నారు. ప్రధాని మోడీ అవలంబిస్తున్న నిరంకుశ విధానాలు తప్పని, కేంద్రం నిర్వహించాల్సిన విమానయాన, పోర్టులు, రైల్వేలు, ఎల్ ఐసీ, విద్యుత్, పెట్రోల్, గ్యాస్ వంటి సంస్థలను అదానీ, అంబానీలకు కట్టబెట్టడాన్ని ప్రజల ముందు పెట్టి ప్రశ్నిస్తే ఈడీ, సీబీఐ, ఐటీలను ఇళ్ల మీదకు పంపి భయభ్రాంతులకు గురి



ఆలేరుటౌన్

చేస్తున్నారని, అందుకు నిదర్శనంగా ఢిల్లీ ఉపముఖ్యమంత్రి సిసోడియా అరెస్ట కళ్ల ముందు కనిపిస్తోందన్నారు. తెలంగాణ అభివృద్ధికి ఎందుకు సహకరించరని, దీనిపై గుండు, అరగుండు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ ఎంపీలు ఎందుకు ఒక్కనాడు కూడా మాట్లాడటం లేదని ప్రశ్నించారు. దీనిపై మాట్లాడితే కేసీఆర్, కేటీఆర్, కవితను అరెస్టు చేస్తామంటున్నారని, ప్రజలకు ఎవరేమి చేస్తున్నారో సోయి లేకుండా మాట్లాడుతున్న బండి సంజయ్, అరవింద్, కిషన్ రెడ్డి మత పిచ్చి లేపి కేంద్రం మెప్పు పొందే ప్రయత్నం చేస్తున్నారని, ఇలాంటి పిచ్చి ప్రయత్నాలను మానుకుని గ్యాస్, పెట్రోల్ ధరలు తగ్గించే ప్రయత్నం చేయాలన్నారు. కేసీఆర్ పై పిచ్చి ప్రేలాపణలు వాగినా, తెలంగాణ ప్రజలను చిన్నచూపు చూసినా తెలంగాణ సాయుధ పోరాటం పునరావృతమవుతుందని, ప్రజలు బట్టలూడదీసి ఉరికిచ్చి కొట్టే చరిత్ర కళ్ల ముందు కనిపిస్తుందంటూ జాగ్రత్త అని హెచ్చరించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల, మున్సిపాలిటీ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పొన్నెబోయిన రమేష్, బొడ్డుపల్లి కల్యాణ్ చక్రవర్తి, గజ్జి మల్లేష్, ఎంపీపీ రచ్చకల్పనలక్ష్మి నర్సింహారెడ్డి, జడ్పీటీసీ గోరుపల్లి శారదసంతోష్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి, సింగిలివిండో చైర్మన్ కంచర్ల అశోక్ రెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు కొండా సోంమల్లు, మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీ నర్సింహారెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రాంపాక నాగయ్య పాల్గొన్నారు.

**భువనగిరిరూరల్ :** గ్యాస్ సిలిండర్ ధరను పెంచడాన్ని నిరసిస్తూ మండలంలోని తాజ్‌పూర్ గ్రామంలో గురువారం సర్పంచ్ బొమ్మరపు సురేష్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహిళలు పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం రహదారిపై నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వం గ్యాస్ ధరలు పెంచి నిరుపేదల బతుకులతో ఆటలాడుతుందని మండిపడ్డారు. గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గించేంత వరకు ఉద్యమం ఆగేదిలేదని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ర్యాకల సంతోష, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు,మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కేంద్రం పెంచిన వంటగ్యాస్ ధరలకు నిరసనగా ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పిలుపు మేరకు గురువారం వడాయిగూడెం సర్పంచ్ గుండు మనీష్ గౌడ్, బీఆర్ ఎస్ గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో వడాయిగూడెం కమాన్ వద్ద కట్టెల పొయ్యిపై వంటచేస్తూ నిరసన వ్యక్తం చేశారు. కో ఆప్షన్ సభ్యురాలు ఎశబోయిన లక్ష్మీ శ్రీశైలం యాదవ్ నాయకత్వంలో మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షుడు కోట చంద్రశేఖర్ , ఉప సర్పంచ్ నీల పోశెట్టి గౌడ్, వార్డు సభ్యులు బబ్బూరి సాగర్ గౌడ్, పబ్బాల రమేష్ , పబ్బాల మాధవి, కోటస్వామి దాస్, నాయకులు శెట్టి గోపాల్ యాదవ్, చుక్కల మల్లయ్య యాదవ్, గుండు రవి గౌడ్, నోముల నర్సింహ్మ యాదవ్, కోట లక్ష్మయ్య, కోట అంజనేయులు , బబ్బూరి అంజమ్మ, నీల భారతమ్మ, శెట్టి హేమలత, బబ్బూరి గీత లు పాల్గన్నారు.

**రాజాపేట:** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని కోరుతూ బీఆర్ఎస్ మండల అధ్యక్షులు నాగిర్తి రాజిరెడ్డి మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి ఆధ్వర్యంలో గురువారం మండలకేంద్రంలో ధర్నా నిర్వహించారు. మోడీ బొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాల సుమలత, ఉప్పలయ్య మదర్ డైరీ డైరెక్టర్ అర్కాల గాల్ రెడ్డి , మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాపోలు లక్ష్మారెడ్డి మాజీ జడ్పిటిసి జిల్లా బిక్షపతి గౌడ్ మండల పార్టీ అధికార ప్రతినిధి సట్టు తిరుమలేష్ రాజపేట టౌన్ అధ్యక్షులు బెడుదే వీరేశం మండల పార్టీ యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్ ,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుర్రం నరసింహ, పీఏసీస్ వైస్ చైర్మెన్ కాకల్ల ఉపేందర్, సర్పంచులు,తదితరులు పాల్గొన్నారు.

**భువనగిరి:** కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశాల అశోక్ డిమాండ్ చేశారు. గురువారం కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలని ఆ పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు అనంతరం డిప్యూటీ తహసిల్దార్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సోమన సబిత , పార్టీ మండల సహాయ కార్యదర్శి గుండ్ల లక్ష్మయ్య సిపిఐ భువనగిరి పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, సహాయ కార్యదర్శి చింతల మల్లేశం, చిక్క నరసయ్య పాల్గొన్నారు.

.పీసీసీ, డిసిసి పిలుపుమేరకు పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాదాసు గోవర్ధన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రిన్స్ చౌరస్తా వద్ద గ్యాస్ సిలిండర్లకు పూలదండలు వేసి నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నాక్ ప్రమోద్ కుమార్, పీసీసీ డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్, మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్, నాయకులు ఎండి.మజార్, ఎండి.అవైస్ చిస్తి, పిట్టల బాలరాజ్, అంగడి నాగరాజ్ ,ఎండి ఆబిద్ అలీ, బెండ శ్రీకాంత్ కూర వెంకటేష్, తాడూరి నరసింహ, డాకూరి ప్రకాష్, ధర్మారెడ్డి పోకల యాదగిరి, సుధాకర్, గుమ్మడిల్లి రమేష్, మనోజ్ పాల్గొన్నారు.

**ఆలేరుటౌన్ :** అన్ని రకాల నిత్యావసరాల ధరలను పెంచుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజలను అందిస్తుందని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేశం, మాజీ జెడ్పీటీసీ సభ్యులు బొట్ల పరమేశ్వర్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం బస్టాండ్ చౌరస్తా ఆవరణలో కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధర నిరసిస్తూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం వైస్ చైర్మన్ మొ రిగాడి మాధవి వెంకటేష్, పిఎసిఎస్ అధ్యక్షులు మొగలగాని మల్లేశం, గ్రంథాలయాల జిల్లా డైరెక్టర్ ఆడే బాలస్వామి, వార్డు కౌన్సిలర్ బేతి రాములు, గంగుల శ్రీనివాస్ , మాదాని పుష్పాపిలిప్, క్యాసగల్ల అనసూయ , సీస మహేశ్వరి , మొరిగాడి ఇందిర ,మంతపురి ఇంచార్జి సర్పంచ్, యాట విజయ ,చిమ్మి భాగ్య ,పాము సువర్ణ ,ఆలేటి అరుణ ,గొల్ల భాగ్య, జూకంటి ఉప్పలయ్య , పూల శ్రావణ్, అన్ని విభాగాల నాయకులు ,కార్యకర్తలు , మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో గురువారం సీపీఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పెరిగిన గ్యాస్ ధర నిరసిస్తూ తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్,మాటూరి జానమ్మ ,నల్ల అందాలు, రాజారెడ్డి, కళ్యాణి, జంగ సరళ, పూలమ్మ ,లక్ష్మీ, విజయ, కనకమ్మ అలిమ బేగం తదితరులు పాల్గొన్నారు.

**అడ్డగుడూర్ :** బీజేపీ ప్రభుత్వం సామాన్యుల నడ్డి విరిచే విధంగా అడ్డగోలుగా పెంచిన వంట గ్యాస్ ధరలకు వ్యతిరేకంగా గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టి కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య , జెడ్పిటిసి శ్రీరాముల జ్యోతి అయోధ్య , బీఆర్ఎస్. మండల అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి చౌగోని సత్యం గౌడ్, పి.ఎ.సి.ఎస్ చైర్మెన్ పొన్నాల వెంకటేశ్వర్లు , స్థానిక సర్పంచ్ బాలెంల త్రివేణి , వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటీసీలు, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు,మహిళలు , బీఆర్ఎస్ట కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**రామన్నపేట :** భారతదేశాన్ని పాలిస్తున్న ఓ మోడీ గారు పేద ప్రజలను బతకనివ్వరా... గ్యాస్, పెట్రోల్, డీజిల్ చెమురు, ఇతర నిత్యవసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచడంతోపాటు జీఎస్టీని విధించి పేద ప్రజల బతుకులతో ఆటలాడుకుంటూ వారి జీవితాలను ఆగం చేస్తున్నావ్ అని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మందడి ఉదయ్ రెడ్డి విమర్శించారు. పెంచిన గ్యాస్, నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదలకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు గురువారం మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్ లో భువనగిరి రోడ్డుపై బైఠాయించి ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి, పిఏసిఎస్ చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, రైతుబంధు అధ్యక్షులు బొక్క మాధవరెడ్డి టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోష బోయిన మల్లేశం, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పోతరాజు సాయి కుమార్, వివిధ గ్రామాల సర్పంచులు అప్పం లక్ష్మీనర్సు, గుద్ద నరసింహారెడ్డి, కోళ్ల స్వామి, మెట్టు మహేందర్ రెడ్డి, ఎంపీటీసీలు దోమల సతీష్, ఎండి అమేర్, నాయకులు పున్న జగన్మోహన్, నీల దయాకర్, అంతటి రమేష్ బద్దుల రమేష్, కూనూరు ముత్తయ్య పున్న వెంకటేశం, పోలేబోయిన నరసింహ, గోగు సత్యనారాయణ, కన్నెబోయిన ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.



రామన్నపేట

**బొమ్మలరామారం :** కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరను పెంచడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు మన్నే శ్రీధర్, మార్కెట్ వైస్ చైర్మన్ సత్యనారాయణ, మండల కార్యదర్శి శ్రీకాంత్, ఉప సర్పంచ్ భరత్,యువజన విభాగ జనరల్ సెక్రెటరీ మెగావత్ జైపాల్, గ్రామశాఖ అధ్యక్షులు ఉపేందర్, సర్పంచ్ రాంరెడ్డి, నాయకులు బండి మహేష్, బేతాళ పాండు పాపిరెడ్డి ,కూర వెంకటేశం, జంగర్ల సంకర్య,రవి , తదితరులు పాల్గొన్నారు.



## తహసీల్దార్ కార్యాలయం తనిఖీ

**నవతెలంగాణ-పాలకీడు**

మండలంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని హుజూర్‌నగర్ ఆర్డీఓ వెంకారెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళ్యాణలక్ష్మి, ధరణి పోర్టల్,ఆధార్ సీడింగ్ గురించి అడిగి తెలుసుకున్నారు. క్రీడా ప్రాంగణాలు ఎంతవరకు పూర్తి అయ్యాయని ఆరాతీశారు. మండలంలోని శూన్య పహాడ్ గ్రామంలో ఓ రైతు సమస్యను పరిష్కరించడంలో భాగంగా ఫీల్డ్ ఎంక్వైరీ చేశారు. అయన వెంటా తహశీల్దార్ శ్రీదేవి, ఏఅర్ఐ రజినీకాంత్, తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది తదితరులున్నారు.

## మున్సిపల్ పర్మిషన్ లేని ఇంటిని కూల్చివేత

**కోదాడరూరల్:**మున్సిపాలిటీ పర్మిషన్ లేకుండా ఇంటిని నిర్మించిన ఇంటిని మున్సిపల్ అధికారులు జేసీబీ సహాయంతో కూల్చివేసిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మున్సిపాలిటీ పరిధిలోని కొమరబండ గ్రామం సర్వేనెంబర్ 211/ 1లో గల మున్సిపాలిటీ అనుమతులు లేకుండా ఇంటి నిర్మాణం చేపట్టారని, ఇంటి యజమానికి నోటీసులు కూడా పంపిన ఎటువంటి స్పందన లేకపోవడంతో నాలుగు గదుల రేకుల ఇంటిని టాస్క్ ఫోర్స్ టీం సహాయంతో మున్సిపల్, పోలీసులు, రెవిన్యూ, ఆర్ అండ్ బీ, ఫైర్ అధికారులు కూల్చివేశారని తెలిపారు. ఇంటి నిర్మాణం చేపట్టే ముందు కచ్చితంగా మున్సిపల్ పర్మిషన్ తీసుకోవాలని తెలియజేశారు. లేకపోతే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- **ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**

**నవతెలంగాణ-కోదాడరూరల్**

పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు పిలుపుమేరకు పెరుగుతున్న సిలిండర్ ధరపై ఏర్పాటుచేసిన నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం రాకముందు 400 రూపాయలు ఉన్న సిలిండర్ ధర ఈరోజు 1200లకు చేరిందన్నారు. పెరుగుతున్న సిలిండర్ ధరలపైన ప్రజలకు అనేక కష్టాలు ఎదురవుతున్న కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని ఆయన తెలిపారు. రేపు కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా ఇప్పటికైనా అడ్డగోలుగా సిలిండర్ ధరలను పెంచకుండా, పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తు పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తాలో రాస్తారోకో , నిరసనలు



నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు, పట్టణ కౌన్సిలర్లు, సొసైటీ చైర్మన్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, రైతు సంఘాల నాయకులు, మహిళా సంఘాల నాయకులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**కళ్యాణ లక్ష్మీ పేదలకు వరం**
**ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్**

కళ్యాణ లక్ష్మీ పేదలకు వరం అని శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. గురువారం నడిగుడెం మండలంలోని తెల్లబల్లి, ఈకే పేట, రామాపురం, చాకిరాల, రత్నవరం గ్రామాలకు చెందిన కల్యాణ లక్ష్మీ షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం 15 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కళ్యాణ లక్ష్మీ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు,తాసిల్దార్ నాగేశ్వరరావు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు వెంకట నరసయ్య, సొసైటీ చైర్మన్ పుట్ట రమేష్, మండల పార్టీ అధ్యక్షులు పల్లా నర్సిరెడ్డి, టిఆర్ఎస్ నాయకులు సురేష్ ప్రసాద్, అనంతల ఆంజనేయులు, బడేటి చంద్రయ్య, శ్రీనివాసరెడ్డి, బొల్లం శ్రీనివాస్, దేవబాత్తిని రమేష్,నల్లమాద నారాయణరావు,సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారికి డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు

- **45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్**

**సూర్యాపేట:**అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సుముఖంగా ఉందని 45 వ. వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ అన్నారు. గురువారం స్థానిక 45 వ వార్డులో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దరఖాస్తులపై వార్డు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర రావు రాష్ట్రంలో ఇల్లు లేని పేదవారు ఉండ కూడదనే



ధ్యేయం తో డబల్ బెడ్ రూమ్ పథకాన్ని తీసుకువచ్చారని అన్నారు. మంత్రి జగదీష్ రెడ్డి ఆదేశానుసారం పట్టణంలో పూర్తయిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క దరఖాస్తు పేరు నమోదు అయిందో లేదో పరిశీలించుకోవాల్సిందిగా వార్డు ప్రజలను కోరారు. వార్డు సభలో దరఖాస్తుదారుల పేర్లను ప్రవేశపెట్టగా ఎలాంటి అభ్యంతరాలు రాలేదన్నారు. అర్హులైన వారి నుండి ఇప్పటికైన దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు గండూరి కృపాకర్ ,వార్డు అధికారి ఉపేంద్ర చారి, ఏ ఎస్ ఓ రాధ , ఆర్ పి విజయ, వీఆర్ఏ బస్కి ఉషయ్య, వార్డు అధ్యక్షులు కుక్కడపు సాలయ్య, నూకల శైలేందర్, బ్లూ సి జానీ, ఇస్మాయిల్, నవీన్ వెంకటేష్ ,బిక్షం ,సందీప్ పాల్గొన్నారు.

# కుటుంబ ఖర్చులు తెలియని సన్యాసి ప్రధాని మోడీ

- **అబద్దాలకు కేరాఫ్ బీజేపీ**
- **ఎంపీ లింగయ్యయాదవ్**

**నవతెలంగాణ-గరిడేపల్లి**

కుటుంబ ఖర్చులు తెలియని సన్యాసి ప్రధాని మోడీ అని ఎంపీ లింగయ్య యాదవ్ విమర్శించారు. మండల కేంద్రంలో గురువారం పార్టీ పిలుపు మేరకు గ్యాస్ సిలిండర్ ధర పెంపు నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన గ్యాస్ సిలిండర్‌తో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అబద్ధాలకు కేరాఫ్ బీజేపీ అని తెలంగాణలో ఉన్న బీజేపీ నాయకులకు నిజంగా సోయి, సిగ్గు ఉంటె పెంచినా గ్యాస్ సిలిండర్ ధరను తగ్గించాలని డిమాండ్ చేశారు. మహిళలు మోడీ పేరు వింటే చాలు భగ్గుమని మండిపడుతున్నారని అన్నారు. బీజేపీ నాయకులు రాష్ట్రం నుండి ఉన్న ఇద్దరు, ముగ్గురూ ఎంపీలను చుసి నోటికి ఎది వస్తె అదే



మాట్లాడుతున్నారని విమర్శించారు. అనంతరం కట్టెలపై వంటవార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెండెం సుజాత శ్రీనివాస్‌గౌడ్, జెడ్పీటీసీ పోరెడ్డి శైలజ రవీందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గుగూలోతు కృష్ణనాయక్, వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ కడియం వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వక్కవంతల పార్థసారథి, వినోద, నాగేశ్వరావు, ఇషాక్, చంద్రయ్య, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**చివ్వెంల** : పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ మున్యా నాయక్ తండా ఎంపీటీసీ సుశీల సాగర్ ఆధ్వర్యంలో సూర్యాపేట ఖమ్మం రహదారి యువన్ కృష్ణ రైస్ మిల్ సమీపం లో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పెంచిన గ్యాస్ ధరలను



తగ్గించాలని డిమాండ్ చేస్తూ,మోడీ డాం డాం అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

**అర్వపల్లి** : కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలని కోరుతూ ధర్నా నిరసన గురువారం ఆ పార్టీ బీఆర్ఎస్‌మండల అధ్యక్షులు గుండ గాని సోమేశ్ గౌడ్ ఆధ్వర్యంలో జనగాం సూర్యాపేట రహదారిపై ప్రధానినరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనంచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మన్నే రేణుక లక్ష్మి నర్సయ్య యాదవ్ గారు జడ్పీటీసి ధావుల వీరప్రసాద్ , లి,ప్రధాన కార్యదర్శి వల్లపు గంగయ్య, దేవాలయ చైర్మెన్ చిల్లంచర్ల విద్యా సాగర్, బోడ్డు రామలింగయ్య,స్థానిక సర్పంచ్ బైరబోయిన సునీత రామలింగయ్య,ఎంపీటీసీ లు కనుకు పద్మ శ్రీనివాస్ రాచకొండ గీత సురేష్ ఉప సర్పంచ్ పులిచేర్ల ప్రభాకర్ వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామ శాఖల అధ్యక్షులు,అనుభంద సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**తిరుమలగిరి** : కేంద్ర ప్రభుత్వం ఇష్టానుసారంగా పెంచిన వంట గ్యాస్ ధరను వెంటనే ఉపసంహరించుకోవాలని మున్సిపల్ చైర్మన్ పోతరాజు రజిని రాజశేఖర్ లక్ష్మి డిమాండ్ చేశారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ పై పెంచిన రూ. 50 రూపాయలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ 8 ఏళ్ల క్రితం రూ. 400 రూపాయలు ఉన్న వంటగ్యాస్ సిలిండర్ ధరను రోజురోజుకు పెంచడం మూలంగా పేద, మధ్యతరగతి ప్రజలపై మోయలేని భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాల మూలంగా వంట గ్యాస్ ధర రూ. 1176.50లకు పెరిగిందన్నారు. దేశంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ విధానం చూస్తుంటే మహిళలను మళ్లీ కట్టెల పొయ్యి పై వంట చేసి కన్నీరు తెచ్చేలా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్నేహలత, మార్కెట్ చైర్మన్ కొమ్మినేని స్రవంతి సతీష్ కుమార్, వైస్ ఎంపీపీ సుజాత, కౌన్సిలర్లు పత్తే పురం సరిత, కుదురుపాక శ్రీలత, గిలకత్తుల ప్రియలత, చాగంటి అనసూయ తదితరులు పాల్గొన్నారు.

**నేరేడుచర్ల:**పెంచిన వంట గ్యాస్ ధరలను కేంద్ర ప్రభుత్వం వెంటనే తగ్గించాలని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చల్లా శ్రీలత రెడ్డి మండల అధ్యక్షులు అరి బండి సురేష్ బాబు ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్కుమల్ల జ్యోతి , జడ్పిటిసి రాపోలు నర్సయ్య , మునిసిపల్ చైర్మన్ చందమల్ల జయ బాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, సింగిల్విండో చైర్మన్ అనంతు శ్రీనివాస్ గౌడ్, %దీక్ష్మూ% పార్టీ నియోజకవర్గ నాయకులు వల్లంశెట్ల రమేష్ బాబు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇంజమూరి యశోద రాములు, మండల మరియు పట్టణ ప్రధాన కార్యదర్శిలు ఎల్లబోయిన లింగ యాదవ్, చిత్తలూరి సైదులు, పోకబత్తిని రాజేష్ , మహిళ అధ్యక్షులు యరమాద సావిత్రమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్:**కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక వివేకానంద సెంటర్లో నిరసన వ్యక్తం చేశారు. నడిరోడ్డుపై కట్టెల పొయ్యితో వంటలు వండి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ నాగేశ్వరరావు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అడ్డు అదుపు లేకుండా ధరలు పెంచుకుంటూ సామాన్యులపై బారాలు మోపుతుందన్నారు నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్యాస్ పై ఉన్న సబ్సిడీని ఎత్తివేయటమే కాకుండా ధరలు పెంచడం దుర్మార్గమన్నారు పెంచన గ్యాస్ ధరను వెంటనే తగ్గించాలని గ్యాస్ పై సబ్సిడీని ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిట్యాల అమర్నాథరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు కొమ్ము శ్రీను, జక్కుల సంబయ్య, దొంగరి మంగమ్మ, గుండా పని కుమారి, గాయత్రి, భాస్కర్, వీర్లపాటి త్రివేణి, గంగరాజు, పార్టీ మహిళా అధ్యక్షురాలు దొంతి రెడ్డి పద్మ, పచ్చిపాలఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

**నాగారం** : కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధరల పెంపుపై మండల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో కట్టెల పొయ్యిమీద వంట చేసి నిరసన కార్యక్రమాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ కూరం మనీ వెంకన్న, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుండ గాని అంబయ్య మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ యారాల రామ్‌రెడ్డి, దోమల బాలమల్లు యారాల నరసింహారెడ్డి, తరాల ఆంజనేయులు, ఈరేటి అంజి, పేరాల యాదగిరి, పొదిలా రమేష్, మల్యాల అశోక్, తదితరులు పాల్గొన్నారు.



**పాలకీడు** : మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు క్రిష్టిపాటి అంజిరెడ్డి అధ్యక్షతన, ఖాళీ సిలిండర్లతో గురువారం మహిళలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంజిరెడ్డి మాట్లాడారు. ఈకార్యక్రమంలో పాలకవీడు ప్రాథమిక సహకార సంఘం చైర్మెన్ సత్యనారాయణరెడ్డి, బీఆర్ఎస్ మహిళమండల అధ్యక్షులు మమత, మహిళ సర్పంచ్‌లు తీగల లక్ష్మి, బొమ్మన బోయిన వెంకటరమణ, పెద్దారపు రామలక్ష్మి, మండల పార్టీ ఉపాధ్యక్షురాలు కొమ్మ గాని అచ్చమ్మ, మండల నాయకులు, మండల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మహిళా కార్యకర్తలు, గ్రామశాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి బస్సునూ పట్టణ బస్టాండ్ లోపల ఆపాలి

నవతెలంగాణ -యాదగిరి గుట్ట

యాదగిరిగుట్టకు వచ్చే వివిధ ప్రాంతాల బస్సులను బస్టాండ్ లోపల ఆపాలని అఖిల పక్ష నాయకులు డిమాండ్ చేశారు .గురువారం కొండపైకి వెళ్లే అన్ని బస్సులను ఇక్కడి నుండి నడపాలని పట్టణ బస్టాండ్ యథావిధిగా కొనసాగించాలని ఆర్టీసీ డిపో కార్యాలయం వద్ద ఆర్టీసీ అధికారులకు అన్ని రాజకీయ పార్టీల, ప్రజాసంఘాల ఐక్యకారచరణ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుండి యాదగిరిగుట్టకు వచ్చే బస్సులను బస్టాండ్ లో ఆపకుండా రోడ్డుపైనే ఆపి దింపడం సరైనది కాదన్నారు. దానివలన ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇక్కడ ఆపకుండా గుండం వద్ద బస్టాండ్ వద్ద బస్సులు ఆపడం వలన అక్కడ సరైన వసతులు లేకపోవడం తో భక్తులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రతి బస్సునూ గతం లాగానే ఇక్కడ నుండి నడపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు కళ్లెం కృష్ణ, కాటబత్తిని ఆంజనేయులు, మంగ నరసింహులు, ముక్కెర్ల మల్లేశం, రచ్చ శ్రీనివాస్, బబ్బూరి శ్రీధర్, దీకొండ జోగయ్య, బండి జంగమ్మ, పేరబోయిన పెంటయ్య, మిట్ట నర్సింగ్, బంజారా బిక్షపతి, బొజ్జ సాంబేష్, మిర్యాల కృష్ణ, బట్టు సతీష్, గుండు నరసింహ బాలయ్య, సాయిలు, మొగులయ్య, ప్రవీణ్, దేవేందర్, మన్సూర్ పాషా, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాజయ్య జన్మదిన వేడుకలు

నవతెలంగాణ -భువనగిరిరూరల్

తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రివర్యులు తాటికొండ రాజయ్య జన్మదిన వేడుకలను గురువారం దీప్తి హోటల్లో ఇంజ మహేష్ మాదిగ ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు కరాటే బాలు, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు, పి సమ్మయ్య మాదిగ, బూడిద నవీన్, ఆలేరు సోషల్ మీడియా ఇవఛార్జ్ ఎండి అన్వర్, రవి, రమేష్, ఎండి అజ్గర్, తదితరులు పాల్గొన్నారు

## వివేకానందలో స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ -రామన్నపేట



స్థానిక వివేకానంద డివైన్ మోడల్ స్కూల్ లో స్వపరిపాలన దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, రాజకీయ నాయకుల, ప్రభుత్వ ఉద్యోగుల వేషధారణలో చూపరులను ఆకర్షించారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకులు తిరుగుడు మల్లికార్జున్ మాట్లాడుతూ వివిధ వేషధారణలో అలరించిన పిల్లలను అభినందించి, స్వపరిపాలన దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని వివరించి, భవిష్యత్తులో పిల్లలందరూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెంచిన గ్యాస్ ధరను తగ్గించాలి

నవతెలంగాణ -ఆలేరు రూరల్

గ్యాస్ధరను వెంటనే తగ్గించాలని పీఓడబ్ల్యు, ఐఎఫ్టీయూ, పీవైఎల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాలోతు సుగుణ, గడ్డం నాగరాజు, మాలోతు లాలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని కొలనుపాక గ్రామంలో వారు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం డబ్బులు ఇంజన్ సర్కార్ ప్రభుత్వం డబుల్ ధరలను పెంచుతూ ప్రజా నడ్డి విరుస్తున్నారని విమర్శించారు. చాయ్ వాళ అనే దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముతూ దేశాన్ని దివాలి తీస్తున్నారని పేర్కొన్నారు. పెంచిన గ్యాస్ సిలిండర్ ధరను వెంటనే తగ్గించాలని డిమాండ్ చ

## .ప్రీతి మృతికి కారణమైన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ -రామన్నపేట

రాగింగ్ భూతానికి బలైన మెడికో విద్యార్థిని ధరవత్ ప్రీతి మృతికి కారణమైన వారిని చట్టపరంగా శిక్షించాలని బీఎస్పి మండల ప్రధాన కార్యదర్శి నకిరేకంటి నర్సింహ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోబీఎస్పి రామన్నపేట సెక్టార్ కమిటీ ఆధ్వర్యంలో కొవ్వతుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నకిరేకంటి నరేష్, మేడి రాజు, బొడ్డు నవీన్, మేకల సంపత్, దుర్గ ప్రసాద్, బన్నీ, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి తీర్చిన సంజీవరెడ్డి

నవతెలంగాణ -ఆలేరు రూరల్

ఆలేరు మండలం శర్భనాపురం గ్రామపంచాయితీకి మంచినీటి బోరు రిపేరు కావడంతో కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు ఎల్లంల సంజీవరెడ్డి సొంత నిధులతో బోర్ వేయించారు. గ్రామానికి నీటి ఎద్దడి లేకుండా తీర్చారు. దీంతో గ్రామస్తులు సంజీవరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిరిగిరి అనిత విద్యాసాగర్, ఉప సర్పంచ్ గడ్డమీద నరేష్, గ్రామస్తులు సుదగాని సత్య రాజయ్య, సుదగాని రాజు, కందుల యాదగిరి ,కారే రాజు, సైదుపురం సురేష్ ,బాబు తదితరులు పాల్గొన్నారు.

## పారుపల్లిలో ప్రజా గోస

నవతెలంగాణ - రాజాపేట

మండలంలోని పారుపల్లి గ్రామంలో గురువారం ప్రజాగోష బీజేపీ భరోసా కార్యక్రమాన్ని శక్తి కేంద్ర ఇన్చార్జి బర్మా శ్రీశైలం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకులు పట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ ,మండల అధ్యక్షులు కాయితి బాల్రెడ్డి, ఆలేరు నియోజకవర్గ నాయకులు కనుగంటి శ్రీనివాస్ రెడ్డి, రమేష్ ,సిద్దేశ్వర్, నాగరాజు, కుమార్,కర్నాకర్ తదితరులు పాల్గొన్నారు

# పెంచిన వంట గ్యాస్ ధరను తగ్గించాలి

నవతెలంగాణ -యాదగిరిగుట్ట



పెంచిన వంట గ్యాస్ ధరను తగ్గించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ మహిళా సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జంగమ్మ డిమాండ్ చేశారు.సిపిఐ రాష్ట్ర పిలుపుమేరకు గురువారం బస్టాండ్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు బబ్బూరి శ్రీధర్ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు బండపల్లి నరసింహ, మహిళా సమైక్య నాయకురాలు ఆరే పుష్ప, ఉ. భాగ్యమ్మ, విజయలక్ష్మి, స్వరూప, ఏ ఐ వై ఎఫ్ మండల కార్యదర్శి కంబాల వెంకటేష్, నాయకులు మన్సూర్ పాషా, శంకర్ వెంకటేష్, చారి తదితరులు పాల్గొన్నారు.

**భూదాన్ పోచంపల్లి :** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలని గురువారం మున్సిపల్ పట్టణ కేంద్రంలోని నేతాజీ చౌరస్తా వద్ద బిఆర్ ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు .మండల వ్యాప్తంగా ఉన్న బీఆర్ఎస్ శ్రేణులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని మోడీ ప్రభుత్వాన్ని, కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న మొండి వైఖరిని ఎండగడుతూ నినాదాలు చేస్తూ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్ ఎంపిపి పాక వెంకటేశం యాదవ్,పిఏసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డిమున్సిపల్ చైర్ పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి ,మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్స్ గుండు మధు కర్నాటి రవి సామల మల్లారెడ్డి కుడికాల అఖిల బలరాం, బారాస మండల పార్టీ అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చిలువేరు బాల నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

**గుండాల :** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధర తక్షణమే తగ్గించాలంటూ గురువారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం మరియు మహిళలు రోడ్డుపై కట్టెల పొయ్యి మీద వంట చేసి నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఖలీల్ మాట్లాడుతూ నిత్యావసర ధరలు పెరిగి పేద మధ్య తరగతి ప్రజలపై ఇప్పటికే భారం పడుతుండగా మళ్లీ గ్యాస్ సిలిండర్ పై 50 రూపాయలు పెంచడం సరికాదని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్,మాజీ జడ్పీటీసీ మండది రామకృష్ణారెడ్డి,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు దార సైదులు నాయకులు యాస భాషిరెడ్డి,చిందం ప్రకాష్,కుంచాల అంజిరెడ్డి,వంగూరి మల్లేష్,రంగారెడ్డి,గిరికత్తుల శ్రీనివాస్,రామ్మల్లు,రంజిత్ రెడ్డి,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

**రాజాపేట:** గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో గురువారం ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించి వినతి పత్రంఅందజేశారు.. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం , ఏఐటీసీ మండల కార్యదర్శి మూలపోచయ్య, మండల అసిస్టెంట్ సెక్రటరీ ఎంజాయ్, హేమలత, చంద్రకళ ,చక్రపాణి, మంగ ఐలయ్య, జంగా ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

**బీబీనగర్ :** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని బ్రాహ్మణపల్లి చౌరస్తా వద్ద కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి బండారు శ్రీరాములు ,నాయకులు గాడి శ్రీనివాస్, నోముల బస్వారెడ్డి, నాగరాజు, లింగాల బాలయ్య, పెరుమల్ల స్వామి, మంచాల స్వరుప, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# ఇన్చార్జి కమిషనర్ను తొలగించి రెగ్యులర్ కమిషనర్ను నియమించాలి

- బహిష్కరించిన కౌన్సిల్ సమావేశానికి హాజరైనట్టు సంతకాలు పెట్టాలని ఒత్తిడి
- నిధుల గోల్ మాల్ పై సమగ్ర విచారణ జరపాలని కాంగ్రెస్ కౌన్సిలర్లు, నాయకుల డిమాండ్

నవతెలంగాణ-మోత్కూరు

అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న మోత్కూరు మున్సిపాలిటీ ఇన్చార్జీ కమిషనర్ ను వెంటనే తొలగించి రెగ్యులర్ కమిషనర్ ను నియమించాలని కాంగ్రెస్ కౌన్సిలర్లు గుర్రం కవిత, కారుపోతుల శిరీష, ఎర్రబెల్లి మల్లమ్మ, కాంగ్రెస్ జిల్లా నాయకులు డాక్టర్ జి.లక్ష్మీ నర్సింహారెడ్డి, అవిశెట్టి అలిమల్లు డిమాండ్ చేశారు.బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ మున్సిపల్ చట్ట ప్రకారం కౌన్సిల్ సమావేశాలు పెట్టకుండా ఐదారు మాసాలకోసారి బిల్లుల ఆమోదం కోసమే నానామాత్రపు సమావేశాలు నిర్వహిస్తున్నారని, ఆదాయ, వ్యయాలు, అభివృద్ధి, ఇతర పనుల అంచనాలు, ఏయే పనులకు నిధులు ఖర్చు చేశారో చెప్పకుండా కౌన్సిలర్లకు వాటి వివరాలు, ఏజెండా కాపీలు ఇవ్వడం లేదని, తమను మాట్లాడనివ్వకుండా సమావేశాలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. మున్సిపల్ చైర్మన్, కమిషనర్ తీరుకు నిరసనగా ఫిబ్రవరి 28న కౌన్సిల్ సమావేశాన్ని బీఆర్ఎస్, కాంగ్రెస్ కౌన్సిలర్లు బహిష్కరించగా అదేరోజు రాత్రి చైర్మన్ భర్త, కమిషనర్ మీకు ఎలాంటి పనులు ఉన్నా చేస్తామంటూ బహిష్కరించిన సమావేశానికి హాజరైనట్టు సంతకాలు పెట్టాలని మున్సిపల్ సిబ్బందితో తీర్మాన రిజిస్టర్లు పంపి ఒత్తిడి చేశారని, ఇలాంటి అప్రజాస్వామ్య చర్యలకు పాల్పడటం దుర్మార్గమని తీవ్రంగా ఖండించారు. మున్సిపల్ చైర్మన్ భర్త, ఇన్చార్జి కమిషనర్ శ్రీకాంత్ పాలనా విధానాలను భ్రష్టు పట్టిస్తున్నారని, వారి చర్యలతో అధికార బీఆర్ఎస్ కౌన్సిలర్లే విసిగిపోయి కౌన్సిల్ సమావేశాన్ని బహిష్కరించారంటే మున్సిపాలిటీలో ఏం జరుగుతుందో ప్రజలు గమనించాలని కోరారు. హరితహారం, చెత్త సేకరణ, ఇతర ఖర్చుల కింద రూ.12 లక్షల 56765 చూపారని, గత ఆదాయ, వ్యయాలను కౌన్సిలర్లకు ఇవ్వకపోగా మళ్లీ అదే ఎజెండాను పంపి నిధుల గోల్ మాల్ కు పాల్పడుతున్నారని ఆరోపించారు. వెంటనే ఇన్చార్జి కమిషనర్ ను తొలగించి రెగ్యులర్ కమిషనర్ ను నియమించాలని, మున్సిపల్ ఆదాయ, వ్యయాలపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కారుపోతుల వెంకన్న, నాయకులు పన్నాల శ్రీనివాస్ రెడ్డి, కె.శ్రీనివాస్, ఎర్రబెల్లి యాదయ్య, ఉయ్యాల అంజయ్య, అన్నెపు నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరూ సేవాగుణం అలవర్చుకోవాలి

నవతెలంగాణ-మోత్కూరు

ప్రతి ఒక్కరూ సేవాగుణం అలవర్చుకోవాలని, సమాజానికి సేవ చేసినప్పుడే ప్రజల్లో గుర్తింపు ఉంటుందని రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు. మోత్కూరు మండలం రాగిబావి గ్రామంలో ఆరాధ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.2 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను బుధవారం ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణిశ్రీకాంత్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులకు మంచినీరు అందించడం కోసం ఆరాధ్య ఫౌండేషన్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కంచర్ల అశోక్ రెడ్డి, సర్పంచ్ రాంపాక నాగయ్య, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## ఆన్లైన్లో ఫిర్యాదులు పెండింగ్లో పెట్టొద్దు

-చౌటుప్పల్ ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి

నవతెలంగాణ- రామన్నపేట

ఆన్లైన్లో ఎలాంటి ఫిర్యాదులు అందిన వెంటనే పరిష్కరించాలని చౌటుప్పల్ ఆర్డిఓ వెంకట ఉపేందర్ రెడ్డి సూచించారు. గురువారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను తనిఖీ చేసి, భూ రికార్డులన్నిటిని సక్రమంగా ఉంచాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ తదితర రికార్డులను సరైన పద్ధతిలో ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ తహసిల్దార్ నరసింహారావు, ఆర్ఐ నగేష్, సీనియర్ సహాయకులు గాలయ్య, అజాం ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా మాణిక్ రెడ్డిని గెలిపించాలి

నవతెలంగాణ-మోత్కూర్

ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకునేందుకు ఉపాధ్యాయ ఉద్యమ చరిత్ర కలిగిన టిఎస్ యూటిఎఫ్ బలపరిచిన అభ్యర్థి పాపన్నగారి మాణిక్ రెడ్డిని ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలిపించాలని టీఎస్ యూటీఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర్ల యాదయ్య కోరారు. తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం మోత్కూరు ఆత్మకూరు (ఎం) , గుండాల మండలాల్లోని ఉన్నత పాఠశాలల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాడుతూ చట్టసభల్లో ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చే మాణిక్ రెడ్డిని గెలిపించాలని అన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అక్కెనపల్లి వెంకటాచారి ,జిల్లా కార్యదర్శి దొడ్డి స్వామి ,మహిళా కార్యదర్శి కె.మమత, మోత్కూరు మండల అధ్యక్షుడు బంధారపు దుర్గాప్రసాద్ ,ఉపాధ్యక్షుడు టి. ఉప్పలయ్య, ఆత్మకూర్ మండల అధ్యక్ష, కార్యదర్శులు దర్శనం వెంకన్న, జె.కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న మండల దీక్ష

నవతెలంగాణ- రాజాపేట

మండలం లోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం వెంటనే గెజిట్ను విడుదల చేయాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్ష గురువారం నాటికి 205వ రోజుకు చేరింది. ఈ దీక్షకి మాదురివెంకటేశం, కొమ్మగానిశాంతయ్య, బొమ్మకృష్ణమూర్తి రమిడ్లబాలరాజు , కలకుంట్లకొమురయ్య ,చల్లూరిచిన్నపోచయ్య , బండిరాజు కటకంగణేష్, ఎదునూరిప్రభాకర్ చెన్నఅంజనేయులు గుర్రంసిద్దిరములు మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గాడి పల్లి శ్రవణ్, ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్, ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్, మాజీ సర్పంచ్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ ధర పెంపుపై కేంద్రం మూల్యం చెల్లించుకోవాల్సిందే..

• జడ్పీ ఛైర్మెన్ బండా నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



నార్కట్‌పల్లి

**నవతెలంగాణ-నార్కట్‌పల్లి**

గ్యాస్ సిలిండర్ ధర సామాన్యుడికి మోయలేని భారాన్ని కేంద్ర. ప్రభుత్వం పేద ప్రజలపై వేస్తున్న భారంతో మహిళల ఆగ్రహానికి కేంద్రం మూల్యం చెల్లించక తప్పదని జెడ్పీ ఛైర్మెన్ బండా నరేందర్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధర పెంపును నిరసిస్తూ బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు గురువారం నార్కట్ పల్లి మండల కేంద్రంలో బస్టాండ్ సెంటర్లో బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళలతో కలిసి రోడ్డుపై కట్టెల పొయ్యి పెట్టి కాళీ సిలిండర్లతో నిరసన వ్యక్తం చేసి ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు బైరెడ్డి కర్ణాకర్ రెడ్డి, మనలోని మహిళా సర్పంచులు ఎంపీటీసీలు. మండలంలోని వివిధ హెూదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

**పెద్దవూర :** కేంద్రంలోని బీజెపి ప్రభుత్వం సామాన్యులు వాడే గ్యాస్ సిలిండర్ ధర పెంచడాన్ని నిరసిస్తూ బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు నాగార్జునసాగర్ శాసనసభ్యులునోముల భగత్ కుమార్ ఆదేశానుసారం గురువారం పెద్దవూర మండల కేంద్రంలో పీఏసీఎస్ ఛైర్మెన్ గుంటుక వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో నాగార్జున సాగర్ హైదరాబాద్ జాతీయ రహదారిపై ఖాళీ గ్యాస్ కుండాలతో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్‌ఎస్ మహిళా అధ్యక్షురాలు మాధవి, మహిళా ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, సర్పంచులు ఎంపీటీసీలు, మహిళా కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

**డిండి :** కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ సిలిండర్ ధరను పెంచుతూ తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు గురువారం ధర్నా నిర్వహించి తహసీల్దార్ ప్రశాంత్‌కు మెమోరాండం అందచేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాధవరం శ్రీనివాసరావు, పేర్వాలా జంగారెడ్డి, డిండి సర్పంచ్ మేకల సాయమ్మ కాశన్న, ఉప సర్పంచ్ నూకం వెంకటేష్ బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు గిరమోని శ్రీనివాస్, మేకల కాశన్న, బాధమోని శ్రీనివాస్ గౌడ్, తండు వెంకటయ్య, బలముల తిరుపతయ్య, ఎంఏ కలీం, గుర్రం సురేష్, రాజేందర్‌రెడ్డి, మూడవత్ రవి, ఏసోబు, ఎం డీ. రషీద్, పసుపులేటి శ్రీనివాస్, నక్క సత్యనారాయణ, ఎండీ. బాసిత్, జంతుక రేనయ్య, శ్రీనివాస్‌చారి, తండు శ్రీను, బండారు నారయ్యగౌడ్, రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

**తిరుమలగిరి సాగర్ :** బీజేపీ ప్రభుత్వం సామాన్యులు వాడే గ్యాస్ సిలిండర్ ధర పెంచడాన్ని నిరసిస్తూ బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పిడిగం నాగయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో మహిళలు పెద్ద ఎత్తున ఖాళీగ్యాస్ బండలతో గురువారం నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబీఎస్‌ఎస్ నియోజకవర్గ అధ్యక్షులు బిక్ష నాయక్, మార్కెట్ డైరెక్టర్ బూడిద హరికృష్ణ ,మండల ప్రధాన కార్యదర్శి పోతుగంటి తిరుమల్, గ్రామ శాఖ అధ్యక్షుడు శాగం అంజిరెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్


చిట్యాలటౌన్

ఆవుల నాసర్‌రెడ్డి, శాగం కోటిరెడ్డి, కొత్తపల్లి శీను ముదిరాజ్, ఇరిగి గోపి, మేరావత్ రతన్, స్వామినాయక్, హనుమునాయక్, లింగాల మొగులయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**దేవరకొండ :** కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజల జీవితాలతో చెలగాటమాడుతుందని ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్, జెడ్పీటీసీ మారుపాకుల అరుణ సురేష్‌గౌడ్ అన్నారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వంట గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ ఆలంపల్లి నరసింహ, వైస్ ఛైర్మెన్ రహత్ అలీ, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, సర్పంచులు మునికుంట్ల విద్యావతి వెంకటరెడ్డి, రమావత్ పద్మ తుల్జా నాయక్, నిర్మల, కౌన్సిలర్లు పొన్నబోయిన భూదేవి సైదులు, తస్కిన్ సుల్తానా, నాయకులు విజయలక్ష్మి, దేవేందర్ నాయక్ ,పున్న వెంకటేశ్వర్లు, నేనావత్ శ్రీను, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ ,పుట్ట మధు, జిల్లా రేణుగౌడ్, దసరా నాయక్, వెంకట్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

**చింతపల్లి :** గ్యాస్ ధర పెంపు విషయంపై కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల మీద ఒక గుది బండ లాగా మారిందని జెడ్పీటీసీ, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి అన్నారు. గురువారం చింతపల్లి మండలం తహశీల్దార్ కార్యాలయం వద్ద కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరల పెంపుకు నిరసనగా బీఆర్‌ఎస్ పార్టీ మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి,సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గున్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రైతు బంధు అధ్యక్షులు ఉజ్జిని విద్య సాగర్ రావు, మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ గోపిడి కిష్టారెడ్డి,బిఆర్‌ఎస్ ప్రచార కార్యదర్శి వింజమూరి రవి,మైనారిటీ అధ్యక్షులు చాంద్ పాషా,రైతు విభాగం మండల అధ్యక్షులు మద్రు రామారావు, విద్యార్థి విభాగం అధ్యక్షులు ఆరెకంటి మురళి, తదితరులు పాల్గొన్నారు.

**పెద్దఅడిశర్లపల్లి :**కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించి పేద ప్రజలను అదుకొవాలని ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ పిలుపువేరకు మండల కేంద్రంలోని తాహసీల్దార్ కార్యాలయం ముందు మహిళలతో కలిసి ధర్నాలో పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిత్యవసర వస్తువుల ధరలు పెంచుతూ పేదలపై అధిక భారం మోపుతుందన్నారు. దేశ సంపదను ఆదాని, అంబానీ కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఎ.సరితా నర్సింహ్మా ,పీఏసీఎస్ ఛైర్మన్ వై.వల్లపరెడ్డి, ఎంపీటీసీలు,సర్పంచులు,బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**చిట్యాలటౌన్ :**కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలని గురువారం చిట్యాల మున్సిపల్ ఛైర్మన్ కోమటి రెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ జడల ఆది మల్లయ్య ,ఎంపీపీ కొలను సునీత వెంకటేశం, మండల పార్టీ అధ్యక్షులు ఆవుల ఐలయ్య యాదవ్ ,వైస్ ఛైర్మన్ కూరెల్ల లింగస్వామి, సింగిల్ విండో వైస్ ఛైర్మన్ మేండే సైదులు, కల్లూరి మల్లారెడ్డి, జిట్ట చంద్రకాంత్ ,గుండెబోయిన సైదులు ,కొలను సతీష్ ,రాచకొండ కిష్టయ్య, శీల సత్యనారాయణ, సిలివేర్ శేఖర్, జిట్టా


చింతపల్లి

బొందయ్య, ఎండీ.శుకూర్, రుద్రవరం యాదయ్య, దాసరి నరసింహ, వరకాంతం నరేందర్‌రెడ్డి, గంట శ్రీనివాస్‌రెడ్డి, కోనేటి ఎల్లయ్య, ఎండీ. ముబీన్, జిట్ట రమేష్ ,చిత్రగంటి ప్రవీణ్ ,గోలి భాస్కర్ ,జిట్టా శేఖర్ ,ఆవుల ఆనంద్ ,ఎలిమినేటి రవి ,జోగు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**దామరచర్ల :** గ్యాస్ ధరల పెంపుకు నిరసనగా బీఅరెస్ ఆధ్వర్యంలో దామరచర్లలో గురువారం రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు వీరకోటి రెడ్డి , జెడ్పిటిసి లలితా హతిరామ్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి డి వెంకటేశ్వర్లు, ఎంపిటిసి లు బాల లక్ష్మీ సత్యనారాయణ ,సైదిరెడ్డి ,మాజీ సర్పంచ్ విరబాబు ,నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం

**నవతెలంగాణ-నల్లగొండ రూరల్**

కనగల్ మండలం ఇరుగంటి పల్లి గ్రామ బీజేపీ కార్యకర్త జాకట్టు జీవయ్యకు రెండు లక్షల రూపాయలు వైద్యానికి అయ్యే ఖర్చును బీజేపీ నాయకులు గురువారం ప్రకటించారు. హాస్పిటల్‌లో పాయిజన్ తాగి హాస్పిటల్ చికిత్స పొందుతున్నారని తెలుసుకొని హాస్పెటల్‌కి వెళ్లి పరామర్శించి చికిత్సకు దాదాపు 2 లక్షల వరకు అయ్యే ఖర్చు తానే భరిస్తాను అని చెప్పి డాక్టర్స్‌ను కలిసి మంచి చికిత్స అందించాలని చెప్పిన బీజేపీ నాయకులు డా"నాగం వర్షిత్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల రాజశేఖర్‌రెడ్డి, జాకెట్టు శ్రీను,కనగల్ మండలం ఉపాధ్యక్షుడు మనిమద్దె వీరయ్య, ఇరుగంటుపల్లి బీజేపీ వార్డ్ మెంబర్ బైరోజి రాము, ఆర్.సికిందర్, సైదులు, రాజారామ్,మహేష్ తదితరులు ఉన్నారు.


## నర్సింహాపురంలో పర్యటించిన గంగాధర్‌రావు

**నవతెలంగాణ-నకిరేకల్**

మండలంలోని నర సింహపురం గ్రామంలో బీఆర్‌ఎస్ నాయకులు బచుపల్లి గంగాధరరావు గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అన్ని విధులలో పర్యటించి అపరిష్కృతంగా ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వాటిని వెంటనే పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ మాలె పవన్ రెడ్డి , గ్రామ ఉపసర్పంచ్ చింతల లింగయ్య యాదవ్, వార్డు సభ్యులు యమునఉపేందర్, రామచంద్రమ్మసత్యనారాయణ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం

**నవతెలంగాణ-నాగార్జునసాగర్**



నందికొండ మున్సిపాలిటీ పైలాన్ కాలనీలోని 9వ వార్డులో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం ఆ వార్డు కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అందత్వం లేని రాష్ట్రంగా చేసేందుకు కృషి చేస్తున్నారని, రాష్ట్రంలో కంటిచూపు సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు వైద్యసేవలు అందించేందుకు సీఎం కేసీఆర్ ఈ పథకాన్ని రూపొందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిష్నర్ రవీందర్ రెడ్డి, సూపర్వైజర్ లకపతి, ఎస్సీ నాయకులు ఆదాసు విక్రమ్, చిత్రం శ్యామ్, వైద్య సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం మహమూద్ అలీ జన్మదిన వేడుకలు

**నవతెలంగాణ-చింతపల్లి**

చింతపల్లి మండల కేంద్రంలో మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో గురువారం బీఆర్‌ఎస్ మైనార్టీ మండల అధ్యక్షులు చాంద్ పాషా ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం మహమూద్ అలీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పండ్లను పంపిణీ చేశారు. అనంతరం మండల అధ్యక్షులు చాంద్ పాషా, దొంతం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్‌ఎస్ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమం కోసం ఎంతో కృషి చేసిందని 70 సంవత్సరాల పరిపాలనలో లేని విధంగా మైనార్టీలకు అన్ని రకాల సహాయ సహకారాలను అందించిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఖలేదు, గోపిడి కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ నాది రమేష్, సాయి రెడ్డిగూడెం సర్పంచ్ రవీందర్ గౌడ్, శేఖర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## బూర నర్సయ్యగౌడ్ జన్మదిన వేడుకలు

**నవతెలంగాణ-చిట్యాలటౌన్**

మాజీ పార్లమెంటు సభ్యులు బూర నర్సయ్య గౌడ్ పుట్టిన రోజు సందర్భంగా చిట్యాల పట్టణ కేంద్రం కనక దుర్గ గుడిలో బూర నర్సయ్యగౌడ్ పేరున అర్చన కార్యక్రమం గురువారం పట్టణ అధ్యక్షుడు కురెళ్ళా శ్రీను అధ్యక్షతన నిర్వహించారు. ఈ పూజ కార్యక్ర మానికి బీజేపీ రాష్ట్ర నాయకులు శేపూరి రవీందర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, జిల్లా కార్యవర్గ సభ్యులు కోళ్ల స్వామి,పల్లపు బుద్ధుడు,పల్లె వెంకన్నలు, దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాస శ్రీనివాస్, కిసాన్ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ జిట్టా కృష్ణ, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి కన్నెబోయిన మహాలింగం, సీనియర్ నాయకులు గుండాల నరేష్,పట్టణ ఉపాధ్యక్షుడు కొండ నరేష్,బూత్ అధ్యక్షులు కుక్కల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమికి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు

**నవతెలంగాణ-అడవిదేవులపల్లి**

అడవిదేవులపల్లి మండల పరిధిలోని ముదిమణిక్యం గ్రామంలోని సర్వే నెంబర్ 13లో 233.02 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉంది. గురువారం ఈ భూమి అక్రమణకు గురికాకుండా ఉండడానికి తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. అనంతరం కార్యాలయం సిబ్బంది మాట్లాడుతూ సర్వే నెంబర్ 13లో కొందరు వ్యక్తులు ఆక్రమిస్తున్నారని, ముదిమాణిక్యం గ్రామప్రజలు కొన్ని రోజులు క్రితం నల్లగొండ జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు, మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కరావుకు పిర్యాదు చేశారని తెలిపారు. వారి ఆదేశాలు మేరకు సదరు ప్రభుత్వం భూమిని ఆక్రమణదారులపై పోలీసులు చట్ట పరమైన చర్యలు తీసుకొనునట్లు తెలిపారు.



## క్రీడాకారులకు ఆర్థిక సాయం

**నవతెలంగాణ-నకిరేకల్**

మండలంలోని మంగళపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ఉమ్మడి జిల్లా జూనియర్ హ్యాండ్ బాల్ సెలక్షన్స్ క్రీడాకారులకు బీఆర్‌ఎస్ నాయకులు బచ్చుపల్లి గంగాధర్ రావు రూ. 14 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా పేరును రాష్ట్రస్థాయిలో నిలపాలన్నారు. సెలక్షన్ అయిన క్రీడాకారులు 8 రోజుల శిక్షణ నిమిత్తం నిజామాబాదులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు పెరుమాళ్ళ నాగయ్య , ప్రాధానోపాధ్యాయులు సత్యనారాయణ, గ్రామ పెద్దలు బచ్చుపల్లి ప్రకాష్ రావు, గ్రామ అయ్యగారు మోహన్ రావు పంతులు , పి ఈ టి పుల్లయ్య , పాఠశాల ఉపాధ్యాయ బృందం, బీజీఆర్ సైన్యం ప్రతినిధులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌గా ఎండీ. ఖాజా మొయిజుద్దీన్

**నవతెలంగాణ-చండూర్**

చండూరు కమిషనర్‌గా ఎండీ. ఖాజా మొయిజుద్దిన్ గురువారం పదవి భాద్యతలు చేపట్టారు. జల్‌పల్లి మునిసిపాలిటీ, రంగారెడ్డి జిల్లా నుండి బదిలీపై చండూరు మునిసిపాలిటికి నూతన కమీషనర్‌గా పదవి భాద్యతలు తీసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కమిషనర్స్ అసోసియేషన్ సెక్రెటరీ ఎండీ. సాబెర్ అలీ ప్రత్యేకంగా చండూరు మునిసిపల్ కార్యాలయముకు వచ్చి నూతన కమీషనర్‌ని సన్మానించారు. ఈ కార్యక్రమములో రెవెన్యూ ఇన్స్పెక్టర్, వార్డ్ ఆఫీసర్స్, బిల్ కలెక్టర్స్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిరంతర సాగునీరు ప్రకటనలకే పరిమితమా..

- మండలంలో సాగునీటి ఇక్కట్లు
- తీర్చాలంటున్న ఎంపీపీ, జెడ్పీటీసీలు

**నవతెలంగాణ-పాలకీడు**

సాగర్ ఎడమ కాలువ సాగునీటి సరఫరా నిలిపివేతపై మండల రైతంగంలో ఆందోళన నెలకొంది. హుజూర్‌నగర్ ఎమ్మెల్యే హామీ మేరకు నీటిని సరఫరా చేసి చివరి ఆయకట్టు రైతుల పొలాలను కాపాడాలని మండల ఎంపీపీ గోపాల్ నాయక్, జెడ్పీటీసీ బుజ్జి మోతిలాల్ అభిప్రాయపడ్డారు. గురువారం వారు స్థానికంగా మాట్లాడారు. ప్రభుత్వం ఎన్ఎస్పీ అధికారులు సాగర్ నీటి వృధాను అరికట్టడంలో భాగంగా తీసుకున్న వారబందీ విధానం రైతుల పాలిట శాపంలా మారింది. వాతావరణంలో వేడి పెరగటం మూలాన ఆయకట్టు చివరి భూముల



రైతుల పొలాలు నిలువునా ఎండిపోతున్నాయి. గత 20 రోజులుగా రైతులు ఇబ్బంది పడుతున్న సందర్భంలో, చివరి భూముల రైతుల విజ్ఞప్తి మేరకు నిరంతరంగా సాగునీటి సరఫరా చేస్తామని సాగర్ డ్యాం చీఫ్ ఇంజనీర్‌కు ఆదేశాలు ఇచ్చామని స్థానిక ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి వెల్లడించిన విషయం విధితమేనన్నారు. కానీ కోదాడ ఇరిగేషన్ ఎస్సీ గతంలో ప్రకటించిన విధంగా నేడు ఎడమ కాలువ ద్వారా సాగునీటి సరఫరా నిలిపివేశారని అన్నారు. వారబందీ విధానంతో చివరి ఆయకట్టు రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటల విద్యుత్తు ఇస్తున్నామని గొప్పలు చెప్పుకోవడమే తప్ప అమలుకు నోచుకోవడం లేదని విమర్శించారు. తాజాగా ఆటోమేటిక్ స్టార్టర్లు తొలగించాలనడం సమంజసం కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ లోపం భూష్ట విధానాల వల్ల ఆరుకాలం శ్రమించి పండించిన పంటలు చేతికందని పరిస్థితి నెలకొందని ఆరోపించారు. ఎమ్మెల్యే రైతులకు ఇచ్చిన హామీ మేరకు తక్షణమే ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి నిరంతరంగా సాగునీరు అందివ్వాలని గతం కంటే అధికంగా నీటిని విడుదల చేసి చివరి భూముల రైతులను కాపాడాలని డిమాండ్ చేశారు.

## మోతేకు శంకర్‌రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయం

**నవతెలంగాణ- మోతే**

మోతే మండలానికి ఎంపీడీవో వేమిరెడ్డి వెంకట శివ శంకర్ రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని ఎంపీపీ ముప్పాని ఆశా శ్రీకాంత్ రెడ్డి, జెడ్పీటీసీ పందిళ్ళపల్లి పుల్లారావు గుర్తు చేశారు. గత నెల 26న ఆయన మృతి చెందడంతో గురువారం మండల పరిషత్ కార్యాలయంలో సంతాప సభ ఎంపీపీ ఆశ శ్రీకాంత్ అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2018 సంవత్సరంలో విధుల్లో చేరి మండల అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. ప్రజలతో ప్రజాప్రతినిధులతో అధికారులతో సన్నితంగా ఉంటూ మండల అభివృద్ధికి చక్కని సలహాలు సూచనలు అందించేవారన్నారు ఆయన లేని లోటు బాధాకరమన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలు లేసి నివాళులర్పించారు ఈ సంతాపసభలో ఎంపీడీవో వెంకటాచారి తాసిల్దార్ యాదగిరి ఎంపీ ఓ హరి సింగ్ నాయక్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు పో ను గో టి నరసింహారావు సర్పంచులు ఎంపీటీసీలు పంచాయతీ కార్యదర్శులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## మిలియన్ మార్చ్ స్ఫూర్తితో తెలంగాణను కాపాడుకుందాం

**నవతెలంగాణ-సూర్యాపేట**

తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రజల ఐక్యత కు మైలు రాయిగా నిలిచిన మిలియన్ మార్చ్ స్ఫూర్తి తో కేసీఆర్ ద్రోహపూరిత, అవినీతి నియంతృత్వ పాలనపై మరోపోరాటం చేసి తెలంగాణ ను కాపాడుకుందాం అని తెలంగాణ జనసమితి జిల్లా అధ్యక్షుడు మాంద్ర మల్లయ్య యాదవ్ పిలుపు నిచ్చారు. మార్చ్ 10న హైదరాబాద్ లో తెలంగాణ జనసమితి నిర్వహించే తెలంగాణ బచావో సదస్సు ను విజయవంతం చేయాలని కోరుతూ గురువారం స్థానిక జనసమితి కార్యాలయంలో వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అమరుల త్యాగాలను ఉద్యమ ఆకాంక్షలను మరిచి అక్రమ సంపాదన, ఆధిపత్య రాజకీయాల కోసంతెలంగాణ ప్రాంత ప్రయోజనాలను తాకట్టు పెట్టారని విమర్శించారు. యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నార బోయిన కిరణ్ మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగ యువకుల ఆత్మ హత్యలకు కెసీఆర్ కారకుడయ్యాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి జనసమితి జిల్లా అధ్యక్షుడు వినయ్ గౌడ్, ఎస్టీ సెల్ పట్టణ కన్వీనర్ సతీష్, యువజన సమితి నాయకులు హరీష్, ప్రభు కుమార్ మైనార్టీ సెల్ నాయకులు సాజిల్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిత్వ వికాస కార్యక్రమం

**నవతెలంగాణ-హుజూర్‌నగర్**

పట్టణంలోనే మైనారిటీ గురుకుల పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస కార్యక్రమం విజయీభవ ట్రస్ట్ కోదాడ వారి ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాస కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మానసిక వికాస నిపుణులు చారు గుండ్ల రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు భయాన్ని విడనాడాలని అపజయం విజయానికి తొలిమెట్టు అన్నారు విద్యార్థినిలు సమయపాలన పాటించుకుంటూ పుస్తక పఠనం చేయాలన్నారు. మానసిక ప్రశాంతతకు యోగాతో పాటు అనుసరించాల్సిన పద్ధతులను ఆయన వివరించారు. ఈ సందర్భంగా ధైర్యం కోల్పోకుండా ఆత్మవిశ్వాసం పెంపొందించుకొని చదువుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రెహానా బేగం, మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న సార్ సినిమా

**నవతెలంగాణ-హుజూర్‌నగర్**

విద్యార్థులు చదువు ద్వారా ఏ విధమైన గౌరవం పెంపొందుతారు సార్ సినిమా చక్కగా వివరించిందని వెలిదండ పాఠశాల విద్యార్థులు, ఇతర పాఠశాలల విద్యార్థులు అన్నారు. గురువారం దాతలు ఏర్పాటు చేసినా రవాణా సౌకర్యంతో తక్కువ ధరకు విద్యార్థులకు హుజూర్ నగర్‌లోని శ్రీనివాస టాకీస్‌లో సినిమా టికెట్లు ఇస్తున్నందున సినిమాకు వచ్చి చూశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ చిత్రం మొదటి నుంచి కూడా విద్యార్థులు ఏ విధంగా చదువుకోవాలి చదువు ద్వారా కలిగే ప్రయోజనాలు ఉపయోగాలను లాభాలను చక్కగా వివరించందన్నారు. సాంఘిక ప్రబోధాత్మకంగా చిత్రం ఉందన్నారు. ఇటువంటి చిత్రాలను తరచుగా విద్యార్థులు చూసినట్లయితే విద్యపై ఆసక్తి పెరగడమే కాకుండా విద్య నేర్చుకోవడంవల్ల కలిగే లాభాలు ఉపయోగాలు కూడా విద్యార్థులకు అర్థమవుతాయన్నారు.

## మహిళలపై వేధింపులు, లైంగికదాడులను అరికట్టాలి

**నవతెలంగాణ-కోదాడరూరల్**

మహిళలపై వేధింపులు, లైంగికదాడులను అరికట్టాలని ప్రగతి మహిళా అధ్యక్షురాలు నూనె సులోచన అన్నారు. గురువారం పట్టణంలోని మహిళా ప్రగతి మహిళా మండలిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళలపై జరుగుతున్న వేధింపులను దాడులను అరికట్టాలని ఖండిస్తూ ఇటీవల చనిపోయిన పీజీ వైద్య విద్యార్థి ప్రీతికి సంతాపం తెలియజేసి మాట్లాడారు. సరైన సాక్ష్యాధారాలతో ఇలాంటి సైకోలకు ఉరిశిక్ష విధించాలని ప్రీతి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండి న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ ఒంటి పులి రమ, కోశాధికారి ఇమ్మడి శ్రీకల్పన, సెక్రెటరీ పాలూరి ఈశ్వరి, కార్యదర్శి బండ్ల దీప, డోగుపర్తి హైమావతి, మాతంగి శైలజ ,ఎం తిరుపతమ్మ, ఆర్.కనకమ్మ, ఎస్ .అనురాధ ,కల్పన, ఉమా, ఎస్. శ్రీదేవి, రమా, భవాని ,తదితర మహిళలు పాల్గొన్నారు.

## దొంగతనాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**నవతెలంగాణ-గరిడేపల్లి**

దొంగతనాలపై మండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ కొండల్‌రెడ్డి సూచించారు. గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలు కొన్ని సూచనలు తప్పకుండా పాటించి తమకు సహకరించాలని కోరారు. గుర్తుతెలియని వ్యక్తులు గ్రామాల్లో అనుమానాస్పదంగా సంచరిస్తే వెంటనే 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. మీరు తీసుకునే చిన్న చిన్న జాగ్రత్తలే మీకు రక్షణగా నిలుస్తాయని, నిత్యం తన సిబ్బందితో కలిసి గ్రామాల్లో నేర నియంత్రణకు తమ వంతు కృషి చేస్తున్నామని, ప్రజలు కూడా తమవంతుగా పోలీస్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

## కొత్తగూడెం వాసికి డాక్టరేట్

**నవతెలంగాణ-గరిడేపల్లి**

మండలంలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన డాక్టర్ ఈసారపు సైదులు భార్య చెరుపల్లి కవితకు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది. చరిత్ర, సంస్కృతి, పురావస్తు శాస్త్ర పీఠం శ్రీశైలం ప్రాంగణంలో విశ్రాంత ఆచార్యులు పెద్దారపు చెన్నారెడ్డి పర్యవేక్షణలో "తెలంగాణ సాయుధ పోరాటంలో ఆరుట్ల దంపతుల పాత్ర - ఒక పరిశీలన" అనే అంశంపై చేసిన పరిశోధనకు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం కవితకు ఫిబ్రవరి 28న డాక్టరేట్ ప్రకటించింది. కాగా కవిత ప్రస్తుతం మహబుబ్ నగర్ జిల్లా జడ్చర్ల పట్టణంలోని డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర శాఖలో సహాయ ఆచార్యులుగా పనిచేస్తుండగా తన భర్త, పిల్లల ప్రోత్సాహం వల్లే డాక్టరేట్ సాధించినట్లుగా కవిత తెలిపారు. డాక్టరేట్ అందకున్న సందర్భంగా గ్రామస్థులు, పలువురు ప్రముఖులు కవితను అభినందించారు.

## టీడీపీ హాయంలోనే సమర్థవంతమైన పరిపాలన

**నవతెలంగాణ-చండూర్**

తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హాయంలోనే ప్రజలకు సమర్థవంతమైన పరిపాలన జరిగిందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మునుగోడు నియోజకవర్గ ఇంచార్జి జక్కలి ఐలయ్యయాదవ్ అన్నారు. గురువారం చండూరు మండల కేంద్రంలో టీడీపీ మునుగోడు నియోజకవర్గం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారం కోలిపోయి 20 సంవత్సరాలు కావస్తున్న తెలంగాణ ప్రాంతంలో నాడు చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు మర్చిపోలేదన్నారు. చంద్రబాబు నాయుడు సృష్టించిన సంపాదనతోనే నేడు కేసీఆర్ పరిపాలన సాగిస్తున్నాడని తెలిపారు. ఇంటింటి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని నేడు శుక్రవారం మునుగోడు మండలం కేంద్రంలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో టీడీపీ పార్లమెంటు ప్రధాన కార్యదర్శి అధికార ప్రతినిధి మక్కేన అప్పారావు, మండల పార్టీ కన్వీనర్లు ఎర్రజల్ల లింగయ్య. దోమల వెంకటయ్య,మొగుదాల పార్వతమ్మ,రావెల ఆంథోని, నెట్టు శ్రీకాంత్, నాయకులు ఎండి షరీఫ్,కొలను వేణుగోపాల్ రెడ్డి,పగడాల లింగయ్య,ముద్దం శ్రీనివాస్ గౌడ్, గంట అంజయ్య, ఎండి పాషా, తదితరులు పాల్గొన్నారు.



## కమలమ్మకు నివాళ్లు

**నవతెలంగాణ-మర్రిగూడ**

ఇటీవల అనారోగ్యంతో మరణించిన మర్రిగూడ మండలం ఖుదాభక్ష పల్లి గ్రామ మాజీ సర్పంచ్ మద్ది విఠల్‌రెడ్డి సతీమణి మద్ది కమలమ్మ దశదినకర్మకు గురువారం తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఆమె స్వగ్రామమైన ఖుదాభక్షపల్లికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి, జెడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులు యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.




## వంట గ్యాస్ ధరలు తగ్గించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు

**నవతెలంగాణ-కోదాడరూరల్**

కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలు తగ్గించాలని లేనట్లయితే ప్రజలను సమీకరించి ప్రజా ఉద్యమాలు చేస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు ,సిపిఎం పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలో గురువారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య భవన్ నుండి ర్యాలీగా వెళ్లి పెంచిన వంట గ్యాస్ ధరలు తగ్గించాలని రాస్తారోకో నిర్వహించి మాట్లాడారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటికీ 12 సార్లు వంట గ్యాస్ ధరలు పెంచిందని, దీనివలన పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారన్నారు. దేశంలో అనేకసార్లు వంట గ్యాస్ తో పాటు డీజిల్, పెట్రోల్, నిత్యవసర సరుకులు ధరలు పెంచడం జరిగిందని వారన్నారు. రోజురోజుకు పెరుగుతున్న ధరల వల్ల ప్రజలు తీవ్ర నష్టాలను ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రజలపై అనేక బారాలు మోపుతున్న బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలంటే ప్రజలు కార్మికులు ప్రజాతంత్ర వాదులు ఐక్య ఉద్యమాలు చేసి బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని వారన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు వెల్ది పద్మావతి, కౌల్దారు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు షేక్ సైదా, టౌన్ కమిటీ సభ్యులు షేక్ జానీ ,శ్రీనివాస్ ,పాషా, నవీన్, వీరారెడ్డి, లింగయ్య, సతీష్ ,పవన్, సైదులు, శివ తదితరులు పాల్గొన్నారు.

## పురుషుల వార్డు లేక ఇబ్బందులు

- వరండాలోనే వైద్యం

**నవతెలంగాణ-కోదాడరూరల్**

పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో పురుషుల వార్డు లేక బాధితులు ఇబ్బందులు పడుతున్నారు. 30 పడకల ఆస్పత్రిలో స్త్రీల వార్డు, పురుషుల వార్డు కూడా ఉన్నది. కానీ పురుషుల వార్డులో డయాలసిస్ కోసం ఏర్పాటు చేశారు. దీంతో పురుషుల వార్డు ఖాళీ లేకపోవడంతో ప్రమాదాలు జరిగిన బాధితులను వరండాలోనే ఉంచి వైద్యం చేస్తున్న దుస్థితి ఏర్పడింది. వేసవి కలం కావడం ఉక్కపోతతో బాధితులు అనేక ఇబ్బందులు పడుతున్నారు అంతేకాకుండా వరండాలో ఫ్యాన్లు కూడా లేకపోవడంతో టేబుల్ ఫ్యాన్లు ఏర్పాటు చేసుకున్నారు. నిత్యం 65 నెంబర్ జాతీయ రహదారిపై ఏదో ఒక ప్రమాదం జరుగుతూ ప్రభుత్వాసుపత్రికి వస్తూ ఉంటారు కానీ ఇక్కడ పురుషుల వార్డు లేకపోవడం విడ్డూరంగా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అధికారులు స్పందించి పురుషుల వార్డును ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## శ్రద్ధాంజలి ఘటించిన మున్సిపల్ చైర్మెన్

**నవతెలంగాణ -చిట్యాలటౌన్**

చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డ్ కి చెందినటువంటి ఆగు అంజయ్య గారు అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది వారి మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించిన మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డిఅనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, సింగిల్ విండో వైస్ చైర్మన్ మెండే సైదులు, కౌన్సిలర్ బెల్లి సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## 'కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అవినీతిపై పోరాటం'

నవతెలంగాణ-డిండి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న అవినీతిపై కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గం ఇన్‌చార్జి బాలునాయక్ అన్నారు. హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో భాగంగా గురువారం డిండి మండలం రామంతాపూర్ గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ శివారులోని మిరప తోటలను సందర్శించి కూలీలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రాజీవ్ గాంధీ నిర్వహిస్తున్న హాత్ సే హాత్ జోడు కార్యక్రమం లక్ష్యం గురించి కూలీలకు వివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లవెల్లి రాజేష్‌రెడ్డి, దొంతినేని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్

నవతెలంగాణ-డిండి

డిండి గ్రామ పంచాయతీ పరిధిలో గల నాలుగవ వార్డ్ దర్గా బజారు కాలనీలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులతో 30లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను గురువారం సర్పంచ్ మేకల సాయమ్మకాశన్న ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌రావు, పేర్వాల జంగారెడ్డి, గిరామోని శ్రీనివాస్, మేకల కాశన్న, బాధమోని శ్రీనివాస్‌గౌడ్, ఎంపి కలీం, గుర్రం సురేష్, ఎండీ. నిరంజన్, మూడవత్ రవి, ఎండీ రషీద్, ఎండీ. బాసిత్, వంగాల శేఖర్‌రెడ్డి, జంతుక రేణయ్య, ఎస్‌కే.ఫీర్ మహమ్మద్, తుమ్మల లక్ష్మారెడ్డి, తుమ్మల మాధవరెడ్డి, ఎస్‌కే. రఫీ, రహీం, ఉమర్, తండు శ్రీనివాసులు, రాంచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



## 'బీటీ రోడ్డు పనులలో నాణ్యత పాటించాలి'

నవతెలంగాణ-చింతపల్లి

బీటీ రోడ్డు పనులలో నాణ్యత పాటించాలని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అధికారులకు సూచించారు. గురువారం చింతపల్లి మండలం కుర్మేడ్ నుండి ఖమ్మంగూడెం గేట్ వరకు గ్రామంలో రూ.1.63కోట్లతో చేపడుతున్న బిటి రోడ్డు పనులను ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....త్వరతిగ రోడ్డు పనులను పూర్తి చేయాలని కోరారు. గ్రామాలకు బీటీ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుంది తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు ఉజ్జిని విద్యాసాగర్ రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, కుంభం శ్రీశైలం గౌడ్, అండేకర్ అశోక్, ఏర్పుల గోవింద్, పూల యాదయ్య పరిమేశ్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం ఎరగండ్లపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ మాదెం శాంతమ్మ వెంకటయ్య హాజరై మాట్లాడారు. మహిళలు అన్ని రంగాలలో చైతన్యవంతులు కావాలని, సమాజంలో మహిళల పట్ల వివక్షత చూపకుండా అన్ని రంగాలలో సమాన అవకాశాలు కల్పించాలన్నారు. లింగ నిర్ధారణ పరీక్షల పై కఠిన చర్యలు తీసుకోవాలని, ఆడబిడ్డలను పుట్టనిద్దాం, ఎదగనిద్దాం, చదవనిద్దాం, అంశంపై మహిళలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ గ్రామపంచాయతీ పరిధిలో పనిచేసే మహిళ అధికారులను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ యశోద, పంచాయతీ కార్యదర్శి పద్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవి, ఏఎన్ఎం ఫైమీన్, వార్డ్ మెంబర్లు రాములమ్మ, పార్వతమ్మ, సంతోష, అంగన్వాడి టీచర్లు రజిత, మమత, సత్తమ్మ, గ్రామ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారం కోసం పోరాటానికి సిద్ధం

నవతెలంగాణ-చండూర్

శక్తి కేంద్రాల పరిధిలో బీజేపీ పార్టీ తలపెట్టిన కార్నర్ మీటింగ్ లో భాగంగా గురువారం చండూరు మున్సిపల్ కేంద్రంలో శ్రీరామ శక్తి కేంద్రం, మార్కెండేశ్వర శక్తి కేంద్రం, హనుమాన్ శక్తి కేంద్రాల్లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా విచ్చేసిన నల్లగొండ పార్లమెంటు కన్వీనర్ బండారు ప్రసాద్, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ చూసినా సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని, చిన్న పిల్లలను వీధి కుక్కలు ఆడపిల్లలను వీధి గుండాలు చంపుతున్నా బి ఆర్ ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వీడడం లేదని విమర్శించారు. మున్సిపల్ పార్టీ అధ్యక్షులు అన్నెపర్తి యాదగిరి, శక్తి కేంద్రం ఇంచార్జి కొత్తపాటి సతీష్ ల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కోమటి వీరేశం, కౌన్సిలర్ గుంటి వెంకటేశం, మున్సిపల్ పార్టీ ఇంచార్జి, జిల్లా కార్యదర్శి దర్శనం వేణు కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు సముద్రాల వెంకన్న, లింగయ్య యాదవ్, రషీద్, బిజిలి యాదయ్య, చంద్రమౌళి, వెంకటశం, యువమోర్చ అధ్యక్షులు సోమ శంకర్, మాదగోని స్వామి, మన్నెం ప్రవీణ్, వేముల పవన్, హరీష్, కారింగు రాజు తదితరులు పాల్గొన్నారు.

# డబల్‌కు నేడు డ్రా

- 13,230 మందికి 4,205 మంది ఫైనల్
- ఒక్క ఇంటికి ఎనిమిది మంది అభ్యర్థుల పోటీ
- కెమెరా నిఘాలో డ్రా
- ఆర్డీవో జయచంద్రరెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలోని అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు నేడు మధ్యాహ్నం పట్టణంలోని ఎంపిక చేసిన 12 కేంద్రాలలో మధ్యాహ్నం మూడు గంటలకు డ్రా తీయనున్నారు. నల్లగొండ పట్టణంలో అధికారులు ఆరు రోజులు స్వీకరించగా 12 కేంద్రాలలో 13230 దరఖాస్తులు వచ్చాయి. దరకాస్తు లను వివిధ మండలాల్లో పని చేసే పంచాయతి రాజ్, రెవెన్యూ సిబ్బంది తో రికార్డ్ స్థాయిలో 5 రోజులలో ఎంక్వైరీ నీ పూర్తి చేయించి, 4,692 మంది నీ ప్రాథమికంగా అర్హులుగా నిర్ధారించారు. అర్హులుగా గుర్తించిన లబ్ధిదారుల వివరాలను 2 రోజుల క్రితం హైదరాబాద్ లోని మీసేవ కేంద్రము లను నిర్వహించే తెలంగాణ టెక్నో లాజికల్ సర్వీసెస్ వారికి పంపించారు. వారు దరఖాస్తు దారుల ఆధార్ నంబర్, ఫుడ్ సెక్యూరిటీ కార్డ్ వివరాల ఆధారంగా వివిధ ప్రభుత్వ శాఖల వెబ్సైట్ లలో నీ వివరాలతో ప్రత్యేక ప్రోగ్రాం ద్వారా విచారించారు. గతంలో లో ఇందిరమ్మ ఇల్లు పొందినవారిని, ప్రభుత్వ ఉద్యోగులనీ, కార్, ట్రాక్టర్ లు ఉన్నవారిని గుర్తించి, 487 మందిని తొలగించి, 4205 మందికి టెక్నో లాజికల్ సర్వీసెస్ క్లియరెన్స్ ఇచ్చింది. ఫైనల్ అయిన లబ్ధిదారులలో ఎంక్వైరీ అధికారు లు, ప్రభుత్వ వెబ్సైట్ గుర్తించని కొంత మంది అనర్హులు ఉండే అవకాశం ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. అలాంటి వారు కనుక ఉంటే, అభ్యంతరాలు తెలియ జేస్తే వారిని విచారించి తొలగించటం జరుగుతుందని అధికారులు పేర్కొంటున్నారు.

అధికారులు వార్డ్ కు 11 మంది చొప్పున దరకాస్తు దారుల సమక్షంలోనే ఎంపిక చేయనున్నారు. డ్రా కార్యక్రమం మొత్తం కూడా కెమెరా నిఘాలో పూర్తి పారదర్శకతతో నిర్వహించనున్నట్లు నల్లగొండ ఆర్డీవో జయచంద్ర రెడ్డి తెలిపారు. డ్రాలో ఎంపిక అయిన వారి అర్హత ను మరొక సారి, తహశీల్దార్ ల ఆధ్వర్యంలో క్షుణ్ణంగా విచారించి 100 శాతం అర్హులు అని తెలిన తరువాతే వారికి పట్టా అందివ్వనున్నట్లు పేర్కొన్నారు. అనర్హులు అని తేలితే, వారిని తొలగించి, వారి స్థానం లో పూర్తి అంగవైకల్యం గల వారినీ గుర్తించి వారికి డబుల్ బెడ్ రూం ఇవ్వనున్నారు. అయితే ఉన్న 552 డబల్ బెడ్ రూమ్ ఇండ్లను దక్కించుకునేందుకు ఒక్క ఇంటికి 8 మంది చొప్పున పోటీ పడుతున్నారు.

**డ్రా తీసే కేంద్రాలు...**

12 18 19 వార్డులకు అమృత గార్డెన్స్ లో, 3 నుంచి 5 వార్డులకు సంబంధించి ఏచూరి గార్డెన్స్ లో, 20 నుండి 22,43 వార్డులకు సంబంధించి ఎస్ ఆర్ గార్డెన్స్ లో, 6,23,24,44 వార్డులకు సంబంధించి అశోక గార్డెన్స్, 7 నుండి 10 వార్డులకు జీఎం గార్డెన్స్, 11, 12, 25, 26, వార్డులకు సంబంధించి సఫోరా గార్డెన్స్, 27 నుంచి 30 వార్డులకు సంబంధించి స్టార్ ఫంక్షన్ హాల్, 31 నుండి 34 వార్డులకు సంబంధించి బండారు గార్డెన్స్, 13 నుండి 17 వార్డులకు సంబంధించి శుభం కన్వర్షన్ హాల్, 35 నుండి 37 వార్డులకు సంబంధించి చిన్న వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్, 38 నుంచి 40,48 వార్డులకు సంబంధించి పోలీస్ ఆడిటోరియం, 41 42 45 46 47 వార్డులకు సంబంధించి టిఎన్జీఎస్ భవన్‌లో డ్రా తీయనున్నారు.

## రాములు గౌడ్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-మర్రిగూడ

బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పందుల రాములుగౌడ్ జన్మదిన వేడుకలు గురువారం మర్రిగూడ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయనతో కేక్ కట్ చేయించి, శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ అనంతరాజు గౌడ్, వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేశం, సర్పంచ్ నల్ల యాదయ్య, పీఏసీఎస్ చైర్మన్ యాదయ్యగౌడ్, నాగరాజు, సుంకరి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



## లారీ అసోసియేషన్ భవనం ప్రారంభం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నార్కట్ పల్లి పట్టణము లో నూతనంగా నిర్మించిన లారీ అసోసియేషన్ భవనాన్ని గురువారం జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రారంభించారు. అనంతరం నగరికల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి గౌడ్ వేరువేరుగా ప్రారంభోత్సవ పూజా కార్యక్రమంలో హాజరు అయి కొబ్బరికాయ కొట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి ,లారీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మంచి రెడ్డి రాజేందర్ రెడ్డి, కార్యదర్శి ఎమ్కె చాంద్ పాషా, స్థానిక మండల అధ్యక్షులు సోమ యుగేందర్ రెడ్డి , సెక్రటరీ పన్నాల నరేందర్ రెడ్డి , పైళ్ల నర్సి రెడ్డి, కోశాధికారి వేముల భూపాల్ . జిల్లా అధ్యక్షులుగుండు నర్సింహ్మ గౌడ్ , దూదిమెట్ల సతియ్యగౌరవ అద్యార్యులు పాశం సూరారెడ్డి, సామకొండల్ రెడ్డి, పన్నల నరేందర్ రెడ్డి, కోశనాకారి పెళ్ళ నర్సిరెడ్డి సజ్జారి సోమిరెడ్డి పాశం వెంకట్ రెడ్డి జానకి రాములు, శ్రీను, సైదులు, ప్రవీణ్ రెడ్డి, అనిల్ రెడ్డి, లారీ యజమానులు. పాల్గొన్నారు.

## రథోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం పెద్ద కాపర్తి గ్రామంలో గల శ్రీ భూ సమేత తిరుమల స్వామి రథోత్సవంలో గురువారం నకిరేకల్ మాజీ శాసనసభ్యులు ఉద్దీపన చైర్మన్ వేముల వీరేశం , బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి , బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల సాంబయ్య లు పాల్గొని దేవాలయంలో పూజలు నిర్వహించి అనంతరం ఆలయ అభివృద్ధికి తన వంతుగా గతంలో చేసిన పనులను కాకుండా, శ్రీ భూ సమేత తిరుమల స్వామి ఆశీస్సులతో మరియు నకిరేకల్ ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసి మునుముందు మిగిలిన పనులను పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో చిట్యాల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటన్ వెంకటేశం గారు సింగిల్ విండో మాజీ చైర్మన్ నర్రా మోహన్ రెడ్డి గారు చిట్యాల మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు అంతటి వెంకటేశం , తాళ్ల వెల్లంల గ్రామ సర్పంచ్ జనగాం రవీందర్ , వెంబాయి గ్రామ సర్పంచ్ అద్దెల నర్సిరెడ్డి , ఆర్ఎస్ఎస్ మండల కోఆర్డినేటర్ అద్దెల లింగారెడ్డి , రామన్నపేట నాయకులు పృథ్వీ, ఆక్రమ్ జెల వెంకటేశం లక్ష్మణ్ రావు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలి

**బీసీ యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టికోలు దీపేందర్**

నవతెలంగాణ-నల్లగొండ

మంచి విద్యాబుద్ధులు నేర్చుకొని ప్రయోజకుడు అవుతాడని భావించిన తల్లిదండ్రులకు పుత్రశోకం మిగిల్చిన శ్రీ చైతన్య విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేసి విద్యాసంస్థల చైర్మెన్ బీఎస్ రావుపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని బీసీ యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టికోలు దీపేందర్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కళాశాల యాజమాన్య వేధింపులు ఒత్తిడి తట్టుకోలేక ఓ ముక్కు పచ్చలారని విద్యార్థి జీవితం బలయిందన్నారు. పది రోజుల క్రితమే ఉప్పల్ ఫిర్జాదిగూడలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో అమ్మాయి ఆత్మహత్య చేసుకుందని ఆమె ఆత్మహత్య ఘటన మరవకముందే హైదరాబాద్‌లోని నర్సింగ్ ప్రాంతంలో ఉన్న శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం కేశంపేట మండలం కొత్తపేట గ్రామానికి చెందిన నాగుల సాత్విక్ అనే ఇంటర్ మీడియట్ చదివే విద్యార్థి తన తరగతి గదిలోనే ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదివే విద్యార్థి సాత్విక్‌ను పెద్ద ఎత్తున ఒత్తిడికి గురిచేయడం తిట్టడం కొట్టడం వల్లే మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. యాజమాన్య వేధింపులు భరించలేక ఆత్మహత్యకు పాల్పడ్డాడని తక్షణమే శ్రీచైతన్య విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేసి విద్యాసంస్థల యాజమాన్యంపై క్రిమినల్ హత్య కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## 'ఆర్ఎస్పీ, ప్రియదర్శినిపై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి'

నవ తెలంగాణ-నార్కట్ పల్లి

బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ యస్ ప్రవీణ్ కుమార్, నకిరేకల్ నియోజకవర్గం ఇన్చార్జి మేడి ప్రియదర్శిని పై బి ఆర్ ఎస్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలని బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షులు చెర్పుపల్లి శాంతి కుమార్ గురువారం ఒక ప్రకటనలో హితవు పలికారు . ఆర్ఎస్పీ , ప్రియదర్శినిపై రామన్నపేట మాజీ వైస్ ఎంపీపీ బద్దుల ఉమా రమేష్ , నీ స్థాయి కాదు విమర్శించే స్థాయి మీది కాదు. లింగయ్య దొర మీ స్థాయి కాదు మీరు తప్పు చేయనప్పుడు ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడిల్సిన అవసరం లేదు. ఆర్ యస్ ప్రవీణ్ కుమార్ భార్య గురించి మాట్లాడిల్సిన పని లేదు? నీ భార్య గురించి ఆర్ఎస్పీ మాట్లాడినా? నువ్వు ఎందుకు మాట్లాడుతునావు నకిరేకల్ నియోజకవర్గంలో నువ్వు ఓడిపోతావు కాబట్టి ఇలాంటి విమర్శలు చేయిస్తున్నావు. నార్కట్ పల్లి లో రెండు ఖరీదైన ఇండ్లు ,నీ కొడుకు తిరగడానికి లక్షల రూపాయల కారు ఎక్కడి నుండి వచ్చాయో? సమాధానం చెప్పాలన్నారు.